

మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news



విలేకరులు కావలెను

పెన్ సాక్షి...న్యూస్ ఛానెల్,మరియు టుడే పల్లెసాక్షి తెలుగు దిన పత్రికకు విలేకరులు కావలెను...

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వెలువబడుతున్న జిల్లా (స్టాపర్లు) (బ్యూరోలు) నియోజకవర్గం,మరియు మండల కేంద్రంలో పనిచేయుటకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడును...

వి. లింగమూర్తి

ఎడిటర్ . కర్నూలు జిల్లా

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు

సెల్...9000367833

సెల్...8074937223



PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 3 సంచిక : 300 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | బుధవారం 19-03-2025


## మార్చిలోనే మాడు...

# పగులతోంది..!!


### ఇక ఏప్రిల్, మేలో పరిస్థితి ఎలా ఉంటుందో..

### ఊహించుకుంటేనే భయం వేస్తుంది

- మే నెలలో కనిపించాల్సిన ఎఫెక్ట్- తెలుగురాష్ట్రాల్లో మార్చిలోనే కనిపిస్తోంది
- వడగాడ్పులు దారెత్తిస్తున్నాయి...
- ఉదయం పదకొండు దాటిందంటే చాలు- ఎండ మండిపోతుంది
- ఇప్పటికే టెంపరేచర్లు 42 డిగ్రీల మార్క్‌ను దాటేశాయి
- రెండు రాష్ట్రాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుంది
- ఒకవైపు ఎండవేడిమి, మరోవైపు ఉక్కపోతతో చుక్కలు చూస్తున్నారు
- మధ్యాహ్నం వేళ అసవరమైతేనే బయటకు రావాలంటూ సూచిస్తోంది
- ఎండ దెబ్బకు గురికాకుండా ఉండేందుకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తోంది
- మార్చి రెండో వారంలోనే రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి

2 లో

మార్చిలోనే మాడు పగులతోంది. ఇక ఏప్రిల్, మేలో పరిస్థితి ఎలా ఉంటుందో.. ఊహించుకుంటేనే భయం వేస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో ఎండలు ఎలా ఉన్నాయి. ఏ ప్రాంతాలకు రెడ్ అలర్ట్ ఇచ్చారు.? వాతావరణశాఖ హెచ్చరికలు ఏంటి..? తెలగు రాష్ట్రాల్లో వెదర్ రిపోర్ట్ ఎలా ఉంది..



తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. మే నెలలో కనిపించాల్సిన ఎఫెక్ట్- తెలుగు రాష్ట్రాల్లో మార్చిలోనే కనిపిస్తోంది. వడగాడ్పులు దారెత్తిస్తున్నాయి. ఉదయం పదకొండు

## ఏపీలో విదేశీ యూనివర్సిటీల...

# క్యాంపస్‌లకు ప్రయత్నాలు

### విద్యకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది



- 2016లోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు యూనివర్సిటీల చట్టం తీసుకొచ్చింది
- అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలన్న ఆలోచనతో ప్రైవేటు యూనివర్సిటీల స్థాపనకు నిర్ణయం తీసుకున్నాం
- గతంలో విశాఖలో సెంచూరియన్ యూనివర్సిటీ ఏర్పాటైంది
- ప్రైవేటు యూనివర్సిటీల సంస్థాగత మార్పులకు ఉద్దేశించి ఈ సవరణ బిల్లును తీసుకువచ్చాం
- రాష్ట్రంలో విదేశీ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌ల ఏర్పాటు కోసం కూడా ప్రయత్నం చేస్తాం
- ప్రతిష్ఠాత్మక బిట్స్ పిలానీ సంస్థకు అమరావతిలో 70 ఎకరాలు కేటాయించాం
- డీప్ టెక్ యూనివర్సిటీ కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం
- విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీ రావాల్సి ఉంది..
- దేశంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లు ఏపీలో ఏర్పాటయ్యేలా చర్యలు : మంత్రి లోకేశ్

2 లో

**అమరావతి:** విద్యకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ చట్ట సవరణ బిల్లును మంత్రి శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడారు. 2016లోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు యూనివర్సిటీల చట్టం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలన్న ఆలోచనతో ప్రైవేటు యూనివర్సిటీల స్థాపనకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. గతంలో విశాఖలో సెంచూరియన్ యూనివర్సిటీ ఏర్పాటైందన్నారు. ప్రైవేటు యూనివర్సిటీల సంస్థాగత మార్పులకు ఉద్దేశించి ఈ సవరణ బిల్లును తీసుకువచ్చామన్నారు. రాష్ట్రంలో విదేశీ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌ల ఏర్పాటు కోసం కూడా ప్రయత్నం చేస్తామని మంత్రి తెలిపారు. ప్రతిష్ఠాత్మక బిట్స్ పిలానీ సంస్థకు అమరావతిలో 70 ఎకరాలు కేటాయించామని.. టాటా లాంటి సంస్థలు కూడా వస్తున్నాయని వివరించారు. డీప్ టెక్ యూనివర్సిటీ కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీ



## కృష్ణా ప్రాజెక్టులు కేఆర్‌ఎంబీకి.. కేంద్రం నోటిఫికేషన్‌పై

# సుప్రీంలో విచారణ

- 2021లో కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది
- మరోవైపు అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ తెలంగాణ నీటిని వాడుకుంటోందని ఏపీ ప్రభుత్వం సైతం సుప్రీంలో పిటిషన్ దాఖలు
- తెలంగాణ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషన్‌లో ఏపీ కోరింది
- ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది
- కేంద్రం ఇచ్చిన పిటిషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ మరో పిటిషన్ వేసింది
- స్టే ఇవ్వాలని తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై 2 వారాల్లో కౌంటర్ వేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ

**దిల్లీ :** కృష్ణానది ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 2021లో కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. మరోవైపు అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ తెలంగాణ నీటిని వాడుకుంటోందని ఏపీ ప్రభుత్వం సైతం సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషన్‌లో ఏపీ కోరింది. ఈ మేరకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. కేంద్రం ఇచ్చిన పిటిషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలని తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై 2 వారాల్లో కౌంటర్ వేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇరు ప్రభుత్వాలు కౌంటర్ దాఖలు చేసిన వారం రోజుల్లో రిజాయిండర్ ఫైల్ చేయాలని జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

## AI-సర్టిఫైడ్ ప్రొఫెషనల్, యువ మేధావి సిద్ధార్థ్ నంద్యాలను...

# అభినందించిన సీఎం చంద్రబాబు

### ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాకు చెందిన సిద్ధార్థ్ కుటుంబం అమెరికాలో స్థిరపడింది

### 14 ఏళ్ల సిద్ధార్థ్ ఒరాకిల్, ARM లచేత గుర్తింపు పొందిన AI నిపుణుడిగా పని చేస్తున్నాడు


- గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లోని రోగులను సైతం పరీక్షించారు
- సిద్ధార్థ్ స్వయంగా స్మార్ట్‌ఫోన్ ఉపయోగించి ఆసుపత్రిలోని రోగులపై పరీక్షలు
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి సిద్ధార్థ్‌కు పూర్తి మద్దతు ఉంటుందని సీఎం హామీ
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా సిద్ధార్థ్ కు అభినందనలు తెలిపారు...
- ఇంత చిన్న వయస్సులో, అతను మనందరికీ ఒక ప్రేరణ
- ఆరోగ్య సంరక్షణ సాంకేతికత పట్ల అతని మక్కువను కొనసాగించాం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడిని ప్రపంచంలోనే అతి పిన్న వయస్సుడైన AI- సర్టిఫైడ్ ప్రొఫెషనల్, భారత సంతతికి చెందిన అమెరికన్ విద్యార్థి సిద్ధార్థ్ నంద్యాల కలుసు కున్నారు. కేవలం ఏడు సెకన్లలో గుండె జబ్బులను గుర్తించగల కృత్రిమ మేధస్సు ఆధారిత అప్లికేషన్ 'సిర్కాడి యావి'ని సిద్ధార్థ్ అభివృద్ధి చేశాడు.

2 లో

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడిని ప్రపంచంలోనే అతి పిన్న వయస్సుడైన AI-సర్టిఫైడ్ ప్రొఫెషనల్, భారత సంతతికి చెందిన అమెరికన్ విద్యార్థి సిద్ధార్థ్ నంద్యాల కలుసుకున్నారు. కేవలం ఏడు సెకన్లలో గుండె జబ్బులను గుర్తించగల కృత్రిమ మేధస్సు ఆధారిత అప్లికేషన్ 'సిర్కాడియావి'ని సిద్ధార్థ్ అభివృద్ధి చేశాడు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాకు చెందిన సిద్ధార్థ్ కుటుంబం అమెరికాలో స్థిరపడింది. 14 ఏళ్ల సిద్ధార్థ్ ఒరాకిల్, ARM లచేత గుర్తింపు పొందిన AI నిపుణుడిగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలోనే హృదయ సంబంధ వ్యాధులను ముందస్తుగా గుర్తించడంలో విప్లవాత్మకంగా మార్చడానికి ఒక యాప్‌ను సిద్ధార్థ్ రూపొందించాడు. ఈ యాప్, స్మార్ట్‌ఫోన్ ఆధారిత గుండె ధ్వని రికార్డింగ్‌లను ఉపయోగిస్తుంది. 96 శాతానికి పైగా ఖచ్చితత్వ రేటును సాధించింది. దీనిని ఇప్పటికే యునైటెడ్ స్టేట్స్‌లో 15,000 మందికి పైగా రోగులు, భారతదేశంలో 700 మంది రోగులపై పరీక్షించారు. వీరిలో గుంటూరు ప్రభుత్వ జనరల్



## ఏపీలో ప్రభుత్వ విభాగాలు, సంస్థల

# విద్యుత్ సర్‌ఛార్జి మాఫీ

- 2024 డిసెంబరు 31 నాటికి ప్రభుత్వం మొత్తం పెండింగ్ బకాయిలు రూ.12,169 కోట్లుగా ఉన్నట్టు ఈఆర్సీ వెల్లడి
- కరెంటు బకాయిలు రూ.9,010 కోట్ల మేర చెల్లింపుల ఆలస్యంపై విధించిన సర్‌ఛార్జి రూ.3,158 కోట్లు ఉన్నట్టు స్పష్టం
- 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కరెంటు బకాయిలు రూ.4,782 కోట్లుగా వెల్లడి
- ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ గడువు తేదీని పొడిగించొద్దని డిస్కమ్‌లకు సూచిస్తూ ఏపీ ఈఆర్సీ ఉత్తర్వులు

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విభాగాలు, సంస్థల విద్యుత్ సర్‌ఛార్జి మాఫీ చేస్తున్నట్టు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీ ఈఆర్సీ) ప్రకటించింది.

**అమరావతి:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విభాగాలు, సంస్థల విద్యుత్ సర్‌ఛార్జి మాఫీ చేస్తున్నట్టు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీ ఈఆర్సీ) ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు వన్‌టైమ్ సెటిల్ మెంట్ స్కీమ్ (ఓటీఎస్) కింద సర్‌ఛార్జి మాఫీ చేసేందుకు అనుమతిచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వ విభాగాలు, సంస్థలన్నీ విద్యుత్ వినియోగం కింద రూ.3,176 కోట్ల మేర డిస్కమ్‌లకు బకాయి పడ్డాయి. బకాయిలపై విధించిన సర్‌ఛార్జిను మాఫీ చేయాలంటూ ప్రభుత్వం లేఖ రాసింది. 2024 డిసెంబరు 31 నాటికి ప్రభుత్వం మొత్తం పెండింగ్ బకాయిలు రూ.12,169 కోట్లుగా ఉన్నట్టు ఈఆర్సీ వెల్లడించింది. ఇందులో కరెంటు బకాయిలు రూ.9,010 కోట్ల ..2వ పేజీలో

పల్లె సాక్షి



## AI-సర్టిఫైడ్ ప్రొఫెషనల్, యువ మేధావి సిద్ధార్థ్ నంద్యాలను...

# అభినందించిన సీఎం చంద్రబాబు

**(మొదటిపేజి తరువాయి)** హాస్పిటల్‌లోని రోగులను సైతం పరీక్షించారు. సిద్ధార్థ్ స్వయంగా స్మార్ట్‌ఫోన్ ఉపయోగించి ఆసుపత్రిలోని రోగులపై పరీక్షలు నిర్వహించారు. సిద్ధార్థ్ సాధించిన పురోగతి గురించి తెలుసుకున్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆయనను సచివాలయానికి ఆహ్వానించి, ఆయన సాధించిన విజయాన్ని స్వయంగా అభినందించారు. దాదాపు అరగంట పాటు జరిగిన ఈ సమావేశం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధార్థ్ ప్రొఫైల్‌ను సమీక్షించి, కృత్రిమ మేధస్సు, ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలలో ఆయన తన పనిని కొనసాగించాలని ప్రోత్సహించారు. సైన్స్ అండ్ టెక్నాలజీకి గణనీయమైన కృషి చేస్తున్న ప్రపంచ తెలుగు ప్రతిభ కోసం తన దార్శనికతను ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి సిద్ధార్థ్‌కు పూర్తి మద్దతు ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా సిద్ధార్థ్ కు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో యువ ఆవిష్కర్తతో పాటు అతని తండ్రి మహేష్, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో సిద్ధార్థ్ చేసిన పని పట్ల తన ప్రశంసలను పంచుకున్నారు. "ఈ 14 ఏళ్ల బాలుడు గుండె సంబంధిత సమస్యలను గుర్తించడం సులభతరం చేశాడు! డల్లాస్‌కు చెందిన యువ AI ఔత్సాహికుడు, ఒరాకిల్, ARM రెండింటి నుండి సర్టిఫికేషన్‌లను కలిగి ఉన్న ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన AI-సర్టిఫైడ్ ప్రొఫెషనల్ సిద్ధార్థ్ నంద్యాలను కలవడం చాలా ఆనందంగా ఉంది. సిద్ధార్థ్ యాప్, సర్కాడియన్ AI, గుండె సంబంధిత సమస్యలను క్షణాల్లో గుర్తించగల వైద్యపరమైన పురోగతి." అని చంద్రబాబు పేర్కొన్నారు. "మానవజాతి ప్రయోజనం కోసం సాంకేతికతను ఉపయోగించడంలో సిద్ధార్థ్ అసాధారణ ప్రతిభ, అంకితభావం చాలా ఆకట్టుకుంది. ఇంత చిన్న వయస్సులో, అతను మనందరికీ ఒక ప్రేరణ. ఆరోగ్య సంరక్షణ సాంకేతికత పట్ల అతని మక్కువను కొనసాగించమని హృదయపూర్వకంగా ప్రోత్సహిస్తున్నాను. అతని అన్ని ప్రయత్నాలలో పూర్తి మద్దతుకు హామీ ఇస్తున్నాను." అంటూ సీఎం చంద్రబాబు రాసుకొచ్చారు.

## ఏపీలో విదేశీ యూనివర్సిటీల...

# క్యాంపస్‌లకు ప్రయత్నాలు

**(మొదటిపేజి తరువాయి)** రావాల్సి ఉందన్నారు. దేశంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లు ఏపీలో ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు.

## ఏపీలో ప్రభుత్వ విభాగాలు, సంస్థల

# విద్యుత్ సర్‌ఛార్జి మాఫీ

**(మొదటిపేజి తరువాయి)** మేర చెల్లింపుల ఆలస్యంపై విధించిన సర్‌ఛార్జి రూ.3,158 కోట్లు ఉన్నట్టు స్పష్టం చేసింది. ఇందులో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కరెంటు బకాయిలు రూ.4,782 కోట్లుగా వెల్లడించింది. వీటిలో రూ.1,605 కోట్ల మేర సర్‌ఛార్జి కట్టాల్సి ఉందని ఈఆర్సీ స్పష్టం చేసింది. ప్రభుత్వ విభాగాలు, సంస్థలు కరెంటు బకాయిలు చెల్లించేందుకు గాను 2024-25 ఆర్థిక సంవత్సరానికి సర్‌ఛార్జిని మాఫీ చేసేందుకు ఈఆర్సీ అనుమతించింది. ప్రత్యేక కేసుగా పరిగణించి ఓటీఎస్ కింద రూ.1,605 కోట్ల మాఫీకి డిస్కమ్ లకు అనుమతి ఇస్తూ ఈఆర్సీ ఉత్తర్వులు ఇచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన కరెంటు బకాయిలను మాత్రం 2025 ఏప్రిల్ 17వ తేదీ లోపు చెల్లించాల్సిందిగా ప్రభుత్వ శాఖలకు ఆదేశాలు జారీచేసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ గడువు తేదీని పొడిగించొద్దని డిస్కమ్ లకు సూచిస్తూ ఏపీ ఈఆర్సీ ఉత్తర్వులు ఇచ్చింది.

## క్రికెట్ బ్యాట్ పట్టిన ఏపీ అసెంబ్లీ స్పీకర్

# అయ్యన్న పాత్రుడు



విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల స్పోర్ట్స్ మీట్ సందడిగా సాగుతోంది. క్రీడల్లో భాగంగా క్రికెట్ పోటీలను ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రడు ప్రారంభించారు. ఈ సందర్భంగా సరదాగా కాసేపు ఆయన బ్యాట్ పట్టి క్రికెట్ ఆడారు. ప్రజాప్రతినిధుల్లో ఉత్సాహాన్ని నింపారు.

## శ్రీశైలం ఆలయ ముఖద్వారం వద్ద

# ఎలుగుబంటి హల్చల్..

### సీసీ కెమెరాలో రికార్డ్!

**పెద్దపులులు, చిరుతలు, ఎలుగుబంట్లు శ్రీశైలాన్ని వదలడం మరోసారి శ్రీశైలం ముఖ ద్వారం వద్ద ఎలుగుబంటి హల్చల్ చేయడం భక్తులను భయభ్రాంతులకు గురిచేసింది. రోడ్డు పై నడుస్తున్న ఎలుగుబంటిను చూసిన భక్తులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.**



నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం ముఖ ద్వారం వద్ద నిన్న రాత్రి11 గంటలకు ఎలుగుబంటి హల్చల్ చేసింది. శ్రీశైలంకి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ముఖద్వారం కూడలి వద్ద ఎలుగుబంటు అటూ ఇటూ తిరుగుతూ శ్రీశైలానికి వచ్చే వాహనాలకు అంతరాయంగా మారింది. రోడ్డు పై నడుస్తున్న ఎలుగుబంటిను చూసిన భక్తులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. భక్తులు తమ సెల్ ఫోన్ ద్వారా చిత్రీకరించడం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ సంఘటన వెలుగులోనికి వచ్చింది ఎలుగుబంటి చూసిన భక్తులు నివ్వెర పోయారు. అయితే నెమ్మదిగా రోడ్డు దాటి అడవిలోకి వెళ్లిపోవడంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఇదివరకు కూడ ఈ ఎలుగుబంటు పలుసార్లు భక్తులకు తారాసపడుతూనే ఉంది. నల్లమల అటవీ ప్రాంతమంతా వన్య మృగాలు తిరిగే ప్రాంతం కాబట్టి భక్తులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వాహనాలు నడపాలని జాగ్రత్తగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.


# కల్లంలో కాలిబూడిదైన మిర్చి..

### పోలీసుల విచారణలో వెలుగులోకి సంచలనాలు..!

మంత్రాల చేస్తున్నాడని అనుమానం.. గ్రామంలో పెద్ద మనిషిగా ఎదుగుతూ పేరు వస్తుందనే అసూయ.. ఇవే ఆ రైతు కల్లంలోని 50 క్వింటాళ్ల మిర్చిని తగులబెట్టడానికి కారణమైంది. దీంతో ఆ రైతు అరుగాలం పండించిన పంట బూడదైంది. ఈ ఘటన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చోటు చేసుకుంది. పినపాక మండలం వెంకట్రావుపేట మిర్చి దహనం కేసులో నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణలో సంచలన విషయాలు బయటపడ్డాయి. మంత్రాలు చేపిస్తున్నాడని నెపంతో మిర్చి దగ్ధం చేశామంటూ నిందితులు పోలీసుల ముందు ఒప్పేకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం వెంకట్రావుపేటలో మార్చి 10వ తేదీన జరిగిన మిర్చి దహనం కేసును ఎట్టకేలకు చేధించారు పోలీసులు. పినపాకలో సంచలనం సృష్టించిన ఈ కేసును వారం రోజుల్లోనే నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన బాలకృష్ణ, వెంకటేశ్వర్లు అనే ఇద్దరు వ్యక్తులు వరుసకు మామ అల్లుళ్లు. వీరికి మిర్చి రైతు పురుషోత్తంకు మధ్య గత కొంతకాలంగా వివాదాలు కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో గత సంవత్సరం బాలకృష్ణ భార్య అనారోగ్యంతో మృతి చెందింది. దానికి ప్రధాన కారణం పురుషోత్తమే అని, అతను మంత్రాలు, చేతబడి చేయించచడం మూలంగానే తన భార్య చనిపోయిందని కక్ష పెంచుకున్నాడు బాలకృష్ణ. తన మామ అయిన వెంకటేశ్వర్లు తో విషయం చెప్పగా, తన ఎదుగుదలకు కూడా పురుషోత్తం అడ్డువస్తున్నాడని వెంకటేశ్వర్లు తెలిపాడు. ఇరువురు కలిసి ఎలాగైనా పురుషోత్తం పై కక్ష తీర్చుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే మార్చి 10వ తారీఖున పురుషోత్తంకు చెందిన కల్లంలో ఆరబెట్టిన సుమారు 50 క్వింటాల మిర్చిని పెట్రోల్ పోసి దహనం చేశారు. అనంతరం అక్కడి నుంచి జారుకున్నారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మంత్రాలు చేయిస్తున్నాడనే నెపంతోనే ఇద్దరు నిందితులు ఈ ఘటనకు పాల్పడ్డారని ఏడూళ్ల బయ్యారం ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు.

# మార్చిలోనే మాడు పగులతోంది..!!

**(మొదటిపేజి తరువాయి)** దాటిందంటే చాలు- ఎండ మండిపోతుంది. ఇప్పటికే టెంపరేచర్లు 42 డిగ్రీల మార్క్‌ను దాటేశాయి. దీంతో ఎండవేడిమికి బయటకు వెళ్లలేని పరిస్థితి ఉంది. రెండు రాష్ట్రాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుం డటంతో జనం అల్లాడుతున్నారు. ఒకవైపు ఎండవేడిమి, మరోవైపు ఉక్కపోతతో చుక్కలు చూస్తున్నారు. అత్యవసర పనుల కోసం బయటకు వచ్చేవారు.. వేడి గాలులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే.. వాతావరణ శాఖ అలెర్ట్ జారీ చేసింది.. మధ్యాహ్నం వేళ అసవరమైతేనే బయటకు రావాలంటూ సూచిస్తోంది.. ఎండ దెబ్బకు గురికాకుండా ఉండేందుకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తోంది. మంగళవారం ఆంధ్రప్రదేశ్ లో 128 మండలాల్లో వడగాలులు, 29 మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశముందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ చెప్పింది.. మంగళవారం (18-03-25) పార్వతీపురం మన్యం జిల్లా-13, శ్రీకాకుళం జిల్లా -7, విజయనగరం జిల్లా-8, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలాల్లో తీవ్ర వడగాల్పులు (29), వడగాల్పులు(99) ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు




%ూ్రాాణహీూ% ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. అటు తెలంగాణలో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. మార్చి రెండో వారంలోనే రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఇక ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉంది. నిన్న తెలంగాణలోని 22 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.. ఒకసారి నిన్నటి ఉష్ణోగ్రతలు ఒకసారి పరిశీలిస్తే.. ఆదిలాబాద్ 40.3, నిజామాబాద్ 40.1, భద్రాచలం 40, మహబూబ్ నగర్ 40, మెదక్ 39.4, హైదరాబాద్ 39.2 డిగ్రీల పగలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి..

**ఆంధ్రాలో అధికమైన ఎండ తీవ్రత..** ఆంధ్రాలో ఎండ తీవ్రత అధికమైంది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. ఒకసారి ఏపీలో నిన్నటి ఉష్ణోగ్రతలు ఒకసారి పరిశీలిస్తే.. పార్వతీపురంమన్యం జిల్లా వీరఘట్టంలో 42.8℃, విజయనగరం జిల్లా తుమ్మికపల్లిలో 42.6℃, అనకాపల్లి జిల్లా నాతవరం, 42.1℃, ప్రకాశం జిల్లా పెద్దారవీడు, 42.1℃, నంద్యాల జిల్లా గోనవరంలో 42.1℃, కర్నూలు జిల్లా నన్నూర్ లో 41.7℃.. అధిక ఉష్ణోగ్రతలు నమోదు కాగా 40 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 78 మండలాల్లో వడగాల్పులు వీచినట్లు వాతావరణ కేంద్రం చెప్పింది.

# ఈ ఏరియాల్లోనే నీళ్ళ కరువు ఎందుకు..?

### రానున్న రోజులు భయంకరంగా మారనున్నాయా..?

**గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం నీటి ట్యాంకర్ల సరఫరా 100 శాతం పెరిగింది. ప్రస్తుతం రోజుకు 11 వేల ట్యాంకర్లు సరఫరా అవుతున్నాయి. ఈ వేసవిలో ఇప్పటివరకు 4.5 లక్షల ట్యాంకర్లు పంపిణీ చేశారు. అయితే, ఆశ్చర్యకర విషయం ఏమిటంటే, ఈ ట్యాంకర్లలో 4 లక్షలు కేవలం 22,000 మంది పదేపదే బుక్ చేసుకుంటున్నారు. ఈ వినియోగదారులు హైటెక్ సిటీ నుంచి బంజారాహిల్స్ వరకు విస్తరించిన ఉన్నత ప్రాంతాల్లో నివసిస్తున్నారు.**



రాష్ట్ర రాజధాని భాగ్యనగరం, ఒకప్పుడు నీటి వనరుల సమృద్ధితో ప్రసిద్ధి చెందిన నగరం. కానీ ఇప్పుడు హైదరాబాద్ మహానగరం నీటి ఎద్దడి సమస్యతో అల్లాడుతోంది. రానున్న రోజుల్లో ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని, ఏప్రిల్-మే నెలల్లో నీటి కటకట అనూహ్య స్థాయిలో ఉండవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం, హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఈ సమస్యపై అధ్యయనం చేసింది.

**100% పెరిగిన ట్యాంకర్ల సరఫరా..** గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం నీటి ట్యాంకర్ల సరఫరా 100 శాతం పెరిగింది. ప్రస్తుతం రోజుకు 11 వేల ట్యాంకర్లు సరఫరా అవుతున్నాయి. ఈ వేసవిలో ఇప్పటివరకు 4.5 లక్షల ట్యాంకర్లు పంపిణీ చేశారు. అయితే, ఆశ్చర్యకర విషయం ఏమిటంటే, ఈ ట్యాంకర్లలో 4 లక్షలు కేవలం 22,000 మంది పదేపదే బుక్ చేసుకుంటున్నారు. ఈ వినియోగదారులు హైటెక్ సిటీ నుంచి బంజారాహిల్స్ వరకు విస్తరించిన ఉన్నత ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో నీటి కొరత ఎంత తీవ్రంగా ఉందంటే, Ikea చుట్టూ 4-5 కిలోమీటర్ల పరిధిలో ఒక్క చుక్క నీరు కూడా భూమిలో ఇంకే పరిస్థితి లేదు.

**సిమెంట్ టాపింగ్స్ అభివృద్ధి శాపంగా మారిందా?...** అభివృద్ధి పేరుతో నగరంలో వేసిన సిమెంట్ రోడ్లు మరియు టాపింగ్స్ ఇప్పుడు భూగర్భ జలాలకు పెను ముప్పుగా పరిణమించాయంటున్నారు నిపుణులు. వర్షపు నీరు భూమిలోకి ఇంకకుండా ఈ సిమెంట్ పొరలు అడ్డుకుంటున్నాయి. ఫలితంగా, భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోయాయి. ఒకప్పుడు బోర్ల ద్వారా సమృద్ధిగా లభించే నీరు ఇప్పుడు అరుదైన వనరుగా మారింది. Ikea వంటి ప్రాంతాల్లో అంతా సిమెంట్‌తో నిండిపోవడంతో, నీటి రీఛార్జ్ అవకాశం పూర్తిగా తగ్గిపోయింది.

**హై-రైజ్ భవనాల నీటి డిమాండ్..** సిమెంట్ టాపింగ్స్ ఒక్కటే కాదు, నీటి సమస్యకు మరో కారణం హై-రైజ్ భవనాలు. 100 గజాల స్థలంలో 5 నుంచి 8 అంతస్తుల భవనాలు నిర్మించి, ఒక్కో భవనంలో 50 మంది నివసిస్తున్నారు. ఈ భవనాల్లో నీటి వినియోగం అమాంతంగా పెరిగింది. కానీ భూగర్భ జలాలను రీఛార్జ్ చేసే వ్యవస్థలు లేకపోవడంతో సమస్య మరింత జటిలమైంది. ఒక వైపు నీటి లభ్యత తగ్గుతుండగా, మరోవైపు డిమాండ్ పెరుగుతుండటం ఈ సంక్షోభానికి ప్రధాన కారణంగా నిలుస్తోంది.


**ఈ వేసవిలో నీటి కటకట తప్పదా?..** ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే, ఏప్రిల్ %-% మే నెలల్లో నీటి కొరత మరింత తీవ్ర స్థాయికి చేరే అవకాశం ఉంది. ఇప్పటికే ట్యాంకర్లపై ఆధారపడే వారి సంఖ్య పెరుగుతుండటం, భూగర్భ జలాలు ఇంకా అడుగంటుతుండటం ప్రమాదంగా మారింది. హైటెక్ సిటీ, బంజారాహిల్స్ వంటి ప్రాంతాల్లో నివాసులు ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**పరిష్కారం ఎక్కడ?...** రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఈ సమస్యపై కొంత అధ్యయనం చేసినట్లు చెబుతున్నప్పటికీ, ఇంకా ఆచరణ సాధ్యమైన చర్యలు కనిపించడం లేదు. సిమెంట్ రోడ్ల స్థానంలో తారు రోడ్ల వంటి పరిష్కారాలు, వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను అమలు చేయడం, హై-రైజ్ భవనాలకు నీటి రీఛార్జ్ వ్యవస్థలను తప్పనిసరి చేయడం వంటి చర్యలు తీసుకుంటే ఈ సమస్యను కొంతవరకు తగ్గించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# మహానగరానికి ముంచుకొచ్చిన ముప్పు...

### ప్రభుత్వానికి నివేదిక పంపిన జలమండలి

హైదరాబాద్‌కు భూగర్భజల నీటి కరువు ముప్పు ముంచుకొచ్చింది. అభివృద్ధిలో దూసుకుపోతున్న హైదరాబాద్ మహానగరంలో అంతకు రెట్టింపు స్థాయిలో భూగర్భ





జలాలు కూడా అడుగంటి పోతున్నాయి. తాజా సర్వేనే అందుకు నిదర్శనం. ఔటర్ రింగ్ రోడ్డు వరకు దాదాపు 948 చదరపు కిలోమీటర్లలో సాంకేతిక నిపుణులతో జలమండలి జరిపిన సర్వేలో కేవలం 27 చదరపు కిలోమీటర్లు మినహా, మిగిలిన 921 చదరపు కిలోమీటర్లలో భూగర్భ జలాలు ప్రమాద స్థాయిలో హైదరాబాద్‌కు భూగర్భజల నీటి కరువు ముప్పు ముంచుకొచ్చింది. అభివృద్ధిలో దూసుకుపోతున్న హైదరాబాద్ మహానగరంలో అంతకు రెట్టింపు స్థాయిలో భూగర్భ జలాలు కూడా అడుగంటి పోతున్నాయి. తాజా సర్వేనే అందుకు నిదర్శనం. ఔటర్ రింగ్ రోడ్డు వరకు దాదాపు 948 చదరపు కిలోమీటర్లలో సాంకేతిక నిపుణులతో జలమండలి జరిపిన సర్వేలో కేవలం 27 చదరపు కిలోమీటర్లు మినహా, మిగిలిన 921 చదరపు కిలోమీటర్లలో భూగర్భ జలాలు ప్రమాద స్థాయిలో అడుగంటిపోయినట్లు నివేదిక సమర్పించారు. హైటెక్ సిటీ మాదాపూర్ శేరిలింగంపల్లి కూకట్పల్లి మిగతా 15 డివిజన్లో అత్యధికంగా నాలుగు లక్షల 50 వాటర్ ట్యాంకులు జలమందలి నుంచి రిపీటెడ్ గా 22,000 మంది బుక్ చేసుకున్నట్లుగా రికార్డులు బయటపడ్డాయి. విచిత్రంగా హైదరాబాద్ చరిత్రలోనే ఎన్నడు లేని విధంగా ఈ విధంగా వాటర్ ట్యాంకులు రిపీటెడ్ గా బుక్ కావడం పట్ల అధికారులు గ్రౌండ్లలో గ్రౌండ్ వాటర్ పై సర్వేలు చేశారు. దీంతో ఈ వాస్తవాలు బయటపడ్డాయి. హైటెక్‌సిటీ ఏరియాలోని ఐక్యా చుట్టూ దాదాపు 5 కిలోమీటర్ల రేడియస్ లో ఎక్కడ కూడా వర్షం నీళ్లు ఇంకే పరిస్థితి దాదాపుగా లేనట్టుగా అధికారులు గుర్తించారు. గత ఏడాది కంటే ఏడాది వర్షపాతం అధికంగా నమోదైనప్పటికీ ఎక్కడ కూడా వర్షం నీరు భూమిలోకి ఇంకే పరిస్థితి లేకుండా సిమెంట్ టాపింగ్ చేయడం ఇంకుడు గుంతలు వంటివి లేకపోవడంతో పడిన వర్షం నీరు అంతా మూసీ నదిలోకి డ్రైనేజీ రూపంలో వెళ్ళిపోతున్నట్లుగా గుర్తించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిరోజు 11 వేల టాంకర్లను నగరవాసులు బుక్ చేసుకుంటున్నారు. గతంతో పోలిస్తే అదనంగా 100% పైగా వాటర్ ట్యాంకులకు డిమాండ్ పెరిగింది. అత్యధికంగా, హైటెక్ సిటీ శేర్లింగంపల్లి కూకట్పల్లి నిజాంపేట్ ప్రగతి నగర్ మాదాపూర్ మణికొండ ఎస్సార్ నగర్ ప్రాంతాలలో వాటర్ ట్యాంకర్లకు డిమాండ్ ఉంది. భూగర్భజాలాలు పడిపోవడంతో అపార్ట్మెంట్లో బోర్లు కూడా పనిచేయడం లేదు. జలమండలి వాటర్ ట్యాంకులపైనే ఈ కాలనీలన్నీ ఆధారపడ్డాయి హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు వరకు వాటర్ ట్యాంకులను సప్లై చేయడానికి మొత్తం 81 వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లో ఉన్నాయి. అత్యవసర పరిస్థితులు ఏర్పడడంతో మరో 17 వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి జలమండలి రంగం సిద్ధం చేసింది. గత ఏడాది 2024లో మొత్తం హైదరాబాద్ నగరానికి వాటర్ సప్లై చేయడానికి 586 వాటర్ ట్యాంకులు ఉన్నాయి. ప్రస్తుతం 678 వాటర్ ట్యాంకులను జలమండలి వినియోగిస్తుంది. దీనికోసం అధనంగా సిబ్బందిని కూడా జలమండలి నియమించింది.

## ఉప చరితకుంట అక్రమనకు గురికాకుండా

# చర్యలు తీసుకోండి

**ఉప చరితకుంట "ఉప చరిత"ను అభివృద్ధి చేయండి:విశ్వ హిందూ పరిషత్**

**రాయదుర్గం :** రాయదుర్గంలోని అత్యంత పురాతన దేవాలయాలైన శ్రీ జంబుకేశ్వర స్వామి మరియు శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవాలయాలకు పూజా కైంకా ర్యాల



నిమిత్తం పూర్వం ఏర్పాటు చేసుకున్న ఉపచారకుంట "ఉపచరిత"అనే కోనేరును ఇటీవల కొంతమంది దురా క్రమణ చేయడానికి ప్రయత్నిం చడం హేయమైన చర్య.పై తెలిపిన ఈ రెండు దేవాలయాల పూజా ఉపచారాలు "కైంకర్యాలు" కోసం ఈ కోనేరును పూర్వం వినియోగించేవారనీ, దీనిని ఉపచార కుంట అని, కాలక్రమేణ దీనినీ ఉప చరిత కుంట అని పిలవబడుతోంది. అయితే కాలక్రమంలో ప్రభుత్వ మరియు దేవాదాయ శాఖ నిర్లక్ష్యం వల్ల కుంటలో పూడిక తీయలేకపోవడం కోనేరును శుభ్రపరిచేందుకు శ్రద్ధ తీసుకోకపోవడం తదితర కారణాలతో ఈ కుంట శిథిలావస్థకు చేరుకుంది. ఈ రెండు దేవాలయాలకు ఎంత ప్రాధాన్యత ఉన్నదో అంతే ప్రాధాన్యత ఈ ఉపచరిత కుంటకు ఉన్నదని ప్రజల ప్రగాఢ విశ్వాసం. అంతే కాకుండా ఇటీవల శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవాలయ అభివృద్ధి పనుల నిమిత్తం మంజూరైన సుమారు రెండు కోట్లు నిధులలో ఈ ఉపచరిత కుంట అభివృద్ధి కూడా ఉన్నదని, అయితే ఈ ఉపచరిత కుంటను కొంతమంది ఆక్రమణదారులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం కబ్జా చేసేందుకు ప్రయత్నించడం దుర్మార్గమని విశ్వ హిందూ పరిషత్ ఖండిస్తున్నది.దేవాదాయ శాఖ అధికారులు ఈ విషయమై స్పందించి హిందువుల భక్తి విశ్వాసాలతో ముడిపడిన స్థలమును ఆక్రమణలకు గురికాకుండా అడ్డుకొని వీలైనంత త్వరగా మంజూరైన నిధులలో ఉప చరిత కుంటను అభివృద్ధి చేయాలని అలాగే ఆక్రమణకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలకు ప్రతిపాదించాలని స్థానిక ఈఓ గారిని విశ్వ హిందూ పరిషత్ విన్నవించుకొనడమైనది. ఇటీవల ఈ దురాక్రమణ విషయమై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాయదుర్గం తాహసిల్దార్ గారిని, కలెక్టర్ గారిని, జిల్లా మరియు జోనల్ ఎండోమెంట్ అధికారులను కోరడమైనదని విశ్వ హిందూ పరిషత్ సవినయంగా తెలియకోరుచున్నది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దేవిరెడ్డిపల్లి రాజేష్, ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, సత్యనారాయణ, కోశాధికారి మాదుగొండే మల్లికార్జున, బజరంగ్దళ్ కన్వీనర్ తట్టే నాగేష్, ఉపాధ్యక్షులు వగ్గా ఆంజనేయులు మరియు అర్చక పురోహిత్ ప్రముఖ్ పూజారి ఆనంద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

**జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్**

**ప్రొద్దుటూరు :** మాల మహానాడు కడప బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నందు వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం తప్పుడు నివేదికను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన ఏకసభ్య



కమిషన్ రాజీవ్ మిశ్రా 2011 జనాభా లెక్కల ప్రకారం నివేదిక తయారుచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఈయడం చాలా దుర్మార్గ చర్య దీనిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు కూడా క్షుణ్ణంగా పరిశీలన చేయాలని మనవి మాలలపై పక్షపాతం చూపకూడదని తెలియజేస్తున్నాను 2025 జనాభా లెక్కల ప్రకారం ఏసీ మాలలు ఎంతమంది ఉన్నారు ఎస్సీ మాదిగ సోదరులు ఎంతమంది ఉన్నారు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది దాన్ని బట్టి చూస్తే పర్సంటేజ్ అనేది ఎవరికి ఎక్కువ ఎవరికి తక్కువ అనేది నిర్ధారణజరుగుతుంది దీనిని పూర్తిగా ఖండిస్తున్నాము.ఈ కార్యక్రమంలో సత్రి లక్ష్మయ్య, రాష్ట్ర కార్యదర్శి గూడెం చెరువు సంపత్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలల పరిరక్షణ పందిటి మోహన్, కడప జిల్లా అధ్యక్షులు హ్యూమన్ రైట్స్ మేకల వెంకటన్న, శ్రీపతి భాస్కర్, దళిత సైన్యం మూటకట్ల ఆశీర్వాదం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పొద్దుటూరు పట్టణ అధ్యక్షులు జె పవన్, సాత్రి శేఖర్, రాబర్ట్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల సంఘం నియోజవర్గం

# అధ్యక్షులుగా ఎన్నికైన ఓబులేష్

**రాయదుర్గం :** ఏఐవైఎఫ్. ఎస్ఎఫ్ఐ సేవా భరత్ ఆకలి బంధం స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల సంఘం రాయదుర్గం నియోజవర్గం అధ్యక్షులుగా



ఎన్నికైన ఓబులేష్ అన్న గారికి ఘనంగా సత్కరించడం జరిగింది సేవ భారత్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగాధర్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన ఓబులేష్ గారికి పూలమాలలతో శాల్వలతో ఘనంగా సన్మానించడం జరిగింది ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రేష్.ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ సేవభారత్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగాధర్ ఆకలి బంధం సేవ సంస్థ సభ్యులు సురేష్ మాట్లాడుతూ ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షులుగా ఓబులేషు ను నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నాం అదేవిధంగా .రాయదుర్గం నియోజకవర్గంలో ఇప్పటికే నియోజవర్గ స్థాయి రిపోర్టర్ గా పనిచేస్తూ పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఏ సమస్య వచ్చిన విలేకరుగా తన వృత్తిని నిర్వర్తిస్తూ ముందుకు వెళుతున్న ఓబులేష్ గారికి మరింతగా ఉన్నత స్థాయిని పెంచేలా పేద ప్రజల మానవ హక్కులకు ఎలాంటి భంగం కలిగిన వారికి అండగా ఉంటూ న్యాయపోరాటం చేయాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు ఇప్పటికీ పూర్తి అవగాహన లేకుండా కొన్నిచోట్ల ఉండడం జరుగుతుంది అలాంటి వారికి ఈ దేశంలోన రాష్ట్రంలోన న్యాయస్థానలు పట్ల పోలీస్ వ్యవస్థ పట్ల ఈ చట్టంలో లోబడి ఉన్నటువంటి ప్రతి కార్యాలయంలో ప్రజా మానవ హక్కులు ఏంటని తెలియజేసి వారిని చైతన్య పరచడంలో విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన సందర్భం ఉంది వీటి పైన పూర్తిస్థాయిలో ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం గా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి అవసరాలను వారి కష్టాలను తీర్చాలని చట్టాలో ఉన్నటువంటి సమస్యలను తెలియజేసి వారికి తోడ్పాటుగా ఉండాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ రాయదుర్గం తాలూక అధ్యక్షుడు కుమార్, ఏఐవైఎఫ్ నాయకులు ఆకలి బంధం స్వచ్ఛంద సంస్థ సభ్యులు,దినకర్ జునైద్ జాఫర్, చిన్న సేవ భారత్ ట్రస్టు సభ్యులు రామంజి నాగరాజు రమేష్ తదితరుల పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన (PGRS) అర్జీలను గడువులోగా...

# సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపాలి

**రీఓపెన్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి, మార్చి 18 : (పల్లెసాక్షి ప్రతినిధి):** :ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన (PGRS) అర్జీలను గడువులోగా సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపాలి అని సంబంధిత జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (PGRS) పై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా రెవెన్యు అధికారి నరసింహులు, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు (PGRS) అధిక ప్రాదాన్యత ఇస్తుందని, అర్జీలకు సంతృప్తి స్థాయిలో నాణ్యమైన పరిష్కారం చూపాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న అర్జీలను ప్రణాళిక బద్ధంగా సంబంధిత అధికారులు పరిష్కారం చూపాలన్నారు. క్షేత్ర స్థాయిలో స్వయంగా వెళ్లి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు.



ఎండార్స్మెంట్లను జాగ్రత్తగా అప్లోడ్ చేయాలని తెలిపారు. సరైన పరిష్కారం చూపగలిగితే రీ ఓపెన్ కేసుల సంఖ్య తగ్గుతుందని తెలిపారు. పదే పదే రీ ఓపెన్ అవుతున్నా కేసులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అర్జిదారులు వారి సమస్యకు పరిష్కార దిశగా గ్రీవెన్స్ రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు అర్జీదారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విని సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపాలని అన్నారు. అర్జీలు ఎక్కువ శాతం బియాండ్ ఎస్ ఎల్ కు వెళ్లకుండా రోజువారీగా ఓపెన్ చేసుకోవాలని తెలిపారు.పి 4 సర్వే పక్రియలో భాగంగా ఎంపిడిఓ లు, మున్సిపల్ కమీషనర్ లు ప్రత్యేక దృష్టి పెట్టీ వెనుకబడిన గ్రామాలలో సర్వే ప్రక్రియ ను త్వరిత గతిన పూర్తి చేయాలని తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమములో భాగంగా సి సి రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా సంబంధిత పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్క్ ఫ్రమ్ హెూం సర్వ్ ప్రక్రియ ను వేగవంతం చేయాలని అన్నారు. ఈ నెల 24, 25 వ తేదీలలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరగనున్న నేపథ్యంలో జిల్లా ప్రగతి పైన సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డి పి ఓ సుశీలా దేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోస్మాండ్, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు డ్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్, డిఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న తిరుమల కు రాష్ట్ర ముఖ్యమంత్రి

# నారా చంద్రబాబు నాయుడు రాక

**రేణిగుంట, మార్చి 18 : (పల్లెసాక్షి ప్రతినిధి):** ఈ నెల 20 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తిరుపతి, తిరుమల కు రావడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్.ఎస్. పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం నందు జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు,ఎయిర్పోర్ట్ డైరెక్టర్ డి.భూమినాధన్ తో కలసి ASL లో ( ముందస్తు భద్రత లైజన్ ) భాగంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి పర్యటన భద్రత ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి, తిరుమల పర్యటన సందర్భంగా ఎలాంటి చిన్న పొరపాట్లు కు తావులేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను వంతం చేయాలన్నారు. ఈ నెల 20 న గురువారం రాత్రి 9.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి రోడ్డు మార్గాన తిరుమల శ్రీపద్మావతి అతిథి గృహం చేరుకుంటారని తెలిపారు.,శుక్రవారం ఉదయం శ్రీవారిని దర్శించుకుని అనంతరం తిరిగి మధ్యాహ్నం 2 గంటలకు తిరుమల నుండి బయలుదేరి రేణిగుంట విమానాశ్రయం చేరుకొని తిరుగుప్రయాణం కానున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ వారు ప్రత్యేక డాక్టర్లు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ ఏర్పాట్లు చేయాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు, ఫైర్ సేఫ్టీ,శానిటేషన్, కాన్వాయ్ వాహనాలు తదితరాల ఏర్పాటు పై సమీక్ష నిర్వహించారు. విధులు కేటాయించిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ లు రవిమనోహర్చారి,బి.నాగభూషన్ రావ్, ఆర్డీవో శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, డిఎంహెచ్ఓ బాలాజీ నాయక్, , జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, ఎయిర్పోర్ట్ అధికారులు,తహశీల్దార్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

# 10వేలు ఆర్థిక సహాయం

**గిద్దలూరు పల్లెసాక్షి న్యూస్ ప్రతినిధి 19 మార్చి 2025** ప్రకాశం జిల్లా కొమరోలు గ్రామానికి చెందిన గుర్రం చంద్రబాబు ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో వైద్యులు



హార్ట్ సర్జరీ చేయడం జరిగింది. ఇప్పటి వరకు వారి కుటుంబ సభ్యులు సుమారు ఐదు లక్షల రూపాయలు ఖర్చు పెట్టి వైద్యం చేయించారు. అయినా వైద్యులు ఇంకా మెరుగైన వైద్యం చేయించాల్సి ఉందని తెలిపారు. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి వారిది. వైద్య చికిత్స చేయించుకోలేక ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక వెంకటరామిరెడ్డి అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ విషయాన్ని అమ్మ ఫౌండేషన్ మానవ సేవయే మాధవ సేవ అనే సేవాదృక్పథంతో స్పందించి టీం సభ్యుల సహకారంతో వైద్యఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు బాధితుని కుటుంబ సభ్యులను కలిసి, పరామర్శించి వారికి 10 వేల రూపాయలు నగదు అందచేశారు. తగిన వైద్యం చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు సూచించారు. వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న సమయంలో ఆర్థిక సహాయం చేసి ఆదుకున్న అమ్మ ఫౌండేషన్ టీం సభ్యులందరికీ వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సభ్యులు పందన బోయిన భూపాల్, సుధాకర్ యాదవ్, సహదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకమైన ఓటర్ జాబితాను

# తయారు చేయండి

**చిత్తూరు, మార్చి 18:** పారదర్శకమైన ఓటరు జాబితా తయారీకి అధికార యంత్రాంగం చర్యలు చేపడుతున్నదని జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని డి ఆర్ ఓ సమావేశ మంది రంలో జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ల ప్రతినిధులతో డి ఆర్ ఓ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ పారదర్శక ఓటర్ల జాబితా తయారీకి ఈఆర్ఓ లు, ఏఆర్ఓ లు, బిఎల్ఓ లు చర్యలు చేపడుతున్నారని, ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎపిక్ కార్డుల ను ఆధార్ అనుసంధానం చేసే ప్రక్రియ వేగవంతంగా



నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమ నిబంధనలు, చట్టాలలో అవసరమైన మార్పు చేర్పులు చేపట్టడానికి రాజకీయ పార్టీల నుండి సూచనలు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఓటరు నమోదు ప్రక్రియ నిరంతరం కొనసాగుతున్నదని, మరణించిన వారి ఓటును కుటుంబ సభ్యులకు నోటీస్ అందించి తొలగిస్తున్నామన్నారు. ఒక ఓటరు రెండు నియోజకవర్గాలలో ఓటు హక్కు కలిగి ఉన్నట్లు గుర్తించినట్లైతే బి ఎల్ ఓ ల ద్వారా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ స్టేషన్ ల రేషనలైజేషన్ చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో ఫారం 6, 7, 8 కింద 8,268 దరఖాస్తులు అందగా 4,933 దరఖాస్తులు పరిష్కరించామని, మిగిలినవి త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశానికి చిత్తూరు పలమనేరు నగరి కుప్పం ఆర్డీవోలు శ్రీనివాసులు భవాని, భవాని శంకరి, శ్రీనివాసులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులైనటి డి పి ప్రతినిధి వి.సురేంద్ర కుమార్,బి జె పి ప్రతినిధి అట్లూరి శ్రీనివాసులు,వై ఎస్ ఆర్ సి పి ఎన్.ఉదయ్ కుమార్,జనసేన పార్టీ ప్రతినిధి దేవినేని యశ్వంత్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి బాల సుబ్రహ్మణ్యం,బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి బి లోకనాథం,సి పి ఐ ప్రతినిధి వి గంగరాజు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ పరదేశి మరియు ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ వాసుదేవన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గిద్దలూరు మండలం నరవ బయనపల్లి వాసి వనజ కి డాక్టరేట్ పట్టా

**గిద్దలూరు పల్లెసాక్షి న్యూస్ ప్రతినిధి 19 మార్చి 2025** గణిత శాస్త్రంలో ఎఫెక్ట్స్ అఫ్ బౌండరీ స్లిప్ అండ్ వేరిబుల్ ఫిసికల్ ప్రాపర్టీస్ ఆన్ హీట్ అండ్ మాస్ ట్రాన్స్ఫర్ అఫ్ టూ ఫ్లూయిడ్ ఫ్లోస్ ఇన్ ఎ వర్టికల్ ఛానల్ అను అంశంలో చేసిన పరిశోధనకు గాను వనజ గోష్టికి ఆంధ్రప్రదేశ్ లోని సత్యసాయి జిల్లాలో ఉన్న భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసింది. హైదరాబాద్ లోని గణిత శాస్త్ర ఆచార్యులు డాక్టర్ జి శ్రీనివాస్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనలను గుర్తించి



భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ వనజ గోష్టికి డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసింది. వనజ గోష్టి ప్రస్తుతం హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. డాక్టరేట్ పట్టా పొందడం పై వనజ మామ బోయిల్ల నడిపి పొలిరెడ్డి, భర్త చక్రపానిరెడ్డి మరియు కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహ అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## జిల్లాలో జాతీయ రహదారుల భూసేకరణ, నిర్మాణ పనులు త్వరితగతిన...

# పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి, జనవరి 18 :(పల్లెసాక్షి ప్రతినిధి):** జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించిన భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జాతీయ రహదారి భూసేకరణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి వర్చువల్ విధానంలో నేషనల్ హైవే పిడి లు, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓ లు రామ్మోహన్, కిరణ్మయి, భాను ప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తాసిల్దార్లు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారులు నిర్మాణాలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. జిల్లాలో నిర్మితమవుతున్న పలు ప్రాజెక్టులు, జాతీయ రహదారుల సేకరణకు సంబంధించి పనులను ప్రాధాన్యత తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. దీనికి సంబంధించి రెవెన్యూ డివిజన్ అధికారులు, తాసిల్దారులు, జాతీయ రహదారుల అధికారులతో



సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. జాతీయ రహదారి భూసేకరణ పనులు త్వరిత గతిన పూర్తికావడానికి ప్రణాళికను రూపొందించుకొని పూర్తి చేయాలన్నారు. జాతీయ రహదారుల నిర్మాణ పనులు పురోగతి ఉన్న రహదారి విస్తరణ పనులు కూడా వేగంగా చర్యలు తీసుకోవాలని భూ సేకరణకు సంబంధించిన పెండింగ్ పనులలో సంబంధిత ఆర్టీవోలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. భూసేకరణ పెండింగ్ అవార్డు సంబంధించిన పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన ఎటువంటి అలసత్యం లేకుండా వెంటనే పనులు పూర్తయ్యేలా రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎన్ హెచ్ అధికారులు సమన్వయంతో నిర్దేశించుకున్న గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైల్వే ప్రాజెక్టులు నడికుడి శ్రీకాళహస్తి ప్రాజెక్ట్ కు సంబంధించిన భూ సేకరణ పనులు పూర్తయ్యేలా ఆర్డీఓలు, తాశిల్దార్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు.తిరుపతి రేణిగుంట బైపాస్ సంబంధించిన పెండింగ్ భూ సమస్యలను పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ లను ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి, నెల్లూరు, చెన్నై నేషనల్ హైవే పి డీలు తిరుపతి వెంకటేష్, ఎం కె చౌదరి, రవీంద్రరావు, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రీయ బాలల స్వాస్థ కార్యక్రమం

**అనంతపురం** : అనంతపురం లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రాష్ట్రీయ బాలల స్వాస్థ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ




సర్వజన ఆసుపత్రిలో గల జిల్లా త్వరిత చికిత్స కేంద్రం లో జిల్లా వైద్యాధికారి డా . ఈ .బి దేవి ,సూపరింటెండెంట్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వర రావు ఆధ్వర్యం లో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా .జి .నారాయణస్వామి దివ్యాంగ మాసోత్సవం పురస్కరించుకుని జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి విచ్చేసిన వినికిడి లోపం గల బాల బాలికలకు వారి తల్లిదండ్రులకు పుట్టుకతో వచ్చు లోపాలపై అవగాహన కల్పించి అనంతరం వినికిడి లోపం గల వంద మంది పిల్లలకు దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ మరియు జిల్లా త్వరిత కేంద్రం వారి ఆధ్వర్యంలో సెకి-సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆర్థిక సహకారంతో వినికిడి యంత్రాలను అందించామని డా.నారాయణస్వామి పేర్కొన్నారు .ఈ ఏడాదిలో పుట్టుకతో వినికిడి లోపం గల 344 మంది పిల్లలను గుర్తించి మొదటి దశ గా (17-3-2025) 80 మంది పిల్లలకు రెండవ దశగా ఈ రోజునఅనగా 18-3-2025 వ తేదీన 70 మంది పిల్లలకు ఒకొక్కరికి 30000 విలువగల వినికిడి నివారణ యంత్రాలు ఉచితంగా అందించారు. మొత్తం ఈ రెండు రోజుల కార్యక్రమానికి మొత్తం 45 లక్షల రూపాయల విలువైన వినికిడి పరికరాలను దివ్యాంగ పిల్లలకు ఉచితంగా అందజేశారు.జిల్లా వైద్య శాఖ అధికారి మాట్లాడుతూ వినికిడి యంత్రాలను ఉచితంగా అందజేసిన దీనదయాళ్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఈ .ఎన్. టి డిపార్ట్మెంట్ నుండి డా. రాజేష్ ,చిన్నపిల్లల వైద్య నిపుణులు డా. శ్రీవిద్య , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్ నాయక్ ,మేనేజర్ రజిత , ఆడియోలజిస్ట్ గీత,దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ రవితేజ , ప్రోగ్రామింగ్ మేనేజర్ రాజు డిస్టిక్ కోఆర్డినేటర్ గోపిక సక్యం జిల్లా కన్వీనర్ పవన్ కుమార్ మరియు డి ఈ ఐ సి సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ జ్ఞాపకాన్ని ఎప్పటికీ మర్చిపోలేను

**ఇంత మంది గొప్ప వ్యక్తుల మధ్య ఫోటో దిగడం గర్వంగా ఉంది**

**తొలిసారి ఎమ్మెల్యే అయిన నాకు ఇది కొత్త అనుభూతినిచ్చింది**

**అసెంబ్లీ ప్రాంగణంలో ఫోటో షూట్ పై ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందన**

**వెలగలపూడి/అనంతపురం** : తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన తనకు మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సన్నివేశం ఒక ప్రత్యేక అనుభూతినిచ్చిందని అనంతపురం



అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు శాసనమండలి, శాసనసభ స్పీకర్లతో కలిసి ఎమ్మెల్యేలు ఫోటోలు జరిగింది. ఈ ఫోటో తన రాజకీయ జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. 15 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు, సినిమాల్లోనే కాకుండా రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ నాయకుడిగా కోట్లాదిమంది అభిమానం చొరగన్న మంత్రి నారా లోకేష్ తో పాటు ఇంకా ఎంతో మంది సీనియర్లు, దిగ్గజాల మధ్య నేను ఎమ్మెల్యేగా ఉండటం గర్వంగా ఉందన్నారు. మరీ ముఖ్యంగా ఎన్డీఏ కూటమి చరిత్రలో నిలిచిపోయే విధంగా 164 మంది ఎమ్మెల్యేలు గెలవడం అందులో నేను కూడా ఉండటం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## కాలనీలలో మౌలిక వసతులు కల్పించడంలో

# ప్రభుత్వం విఫలం

**పుట్టపర్తి రూరల్:** కాలనీలలో మౌలిక సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రాంభూపాల్ విమర్శించారు.మంగళవారం పుట్టపర్తి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి జగనన్న కాలనీలో సిపిఎం పార్టీ బృందం పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత



ప్రభుత్వంలో జగనన్న కాలనీ పేరుతో పేదల కోసం కట్టించిన ఇండ్లు సుమారు 3400కు పైగా ఉన్నాయని ఇందులో కొన్ని పునాదులకే పరిమితమయ్యాయని, మరికొన్ని గోడలు నిర్మాణం. మిగిలినవి పునాదుల వద్ద ఆగిపోయని, కొంతమంది సొంత డబ్బులు ఖర్చు పెట్టి ఇళ్లను పూర్తి చేసుకుని, పట్టణంలో బాడుగలు చెల్లించుకోలేక సొంత డబ్బులతోనే జిల్లా నిర్మాణాలు పూర్తి చేసుకుని ఇళ్లలోకి చేరారని, కానీ జగనన్న కాలనీలో మాత్రం ప్రభుత్వాలు , అధికారులు కానీ పేదల పట్ల ఏమాత్రం కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారన్నారని వారు తెలిపారు. ఈ కాలనీలలో రోడ్లు , మంచినీటి సౌకర్యం, వీధిలైట్లు, డ్రైనేజ్ కాలువలు, లేవని, ఇక్కడ ఉన్న పేద ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని. వైసీపీ ప్రభుత్వంలో జగనన్న ఇళ్ల పేరుతో ,టిడిపి ప్రభుత్వం లో టిట్కో ఇండ్లు కట్టిస్తామని పేదల కంటే కాంట్రాక్టర్లకు బాగా ఉపయోగపడిందన్నారు. చంద్ర బాబు గతంలో టిట్కో ఇండ్లు కట్టించి వదిలేశారని, వైసీపీలో జగనన్న ఇండ్లు కట్టి మధ్య లోనే వదిలేశారని, సర్వం కోల్పోయింది పేద ప్రజలే అన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఇళ్ల స్థలాలు పేరుతో పేదలను నిలువునా ముంచుతున్నారన్నారని, జిల్లాలోపట్టణ ప్రాంతా ల్లో ట్రీట్కో ఇండ్లు పేరుతో పేద ప్రజల సొమ్ము కాంట్రాక్టర్లు కోట్ల రూపాయలను కాజేశార న్నారని జిల్లాలో జగనన్న కాలనీ పేరుతో కాంట్రాక్టర్లు రాజకీయ నాయకులు పేదలతో ఒక్కొక్కరితో లక్షల రూపాయలు వరకు దోచుకోవడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన విధంగా పట్టణాల్లో రెండు సెంట్లు , గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, ఇవ్వాలని ఉన్న ఇండ్లను కూల్చే పని చేయకుండా జగనన్న కాలనీలో ఇళ్లను పూర్తి చేసి పేదలకు సొంతింటి కలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు .లేని పక్షంలో జిల్లాలో పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈఎస్ వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు జిఎల్ నరసింహులు జంగాలపల్లి పెద్దన్న జెడ్పీ శ్రీనివాసులు, దిల్షాద్ లక్ష్మీనారాయణ ,పార్టీ పట్టణ కార్యదర్శి బ్యాల్ల అంజి, కొత్తచెరువు మండల కార్యదర్శి ముత్యాలు ,పార్టీ సభ్యుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ పాఠశాలల్లో పనిచేసే కాంట్రాక్ట్ ఉదోగ్యులను క్రమబద్ధీకరణ చేసే....

# అవకాశాలు ఏమైనా ఉన్నాయా?

**పార్ట్ టైం ఉద్యోగులకు మినీమం టైం స్కేల్ ఇచ్చే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందా?**

**ఎస్సీ సంక్షేమ పాఠశాలల్లో పని చేసే ఉద్యోగుల పదవి విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచే అవకాశం ఉందా?**

**అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**పుట్టపర్తి** : ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ గా పనిచేసే హిందీ ,ఫిజిక్స్ బోధించే ఉపాధ్యాయులకు ఎలాంటి ప్రమోషన్లు లేకపోవడం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందని మిగతా వారికి ప్రమోషన్లు లభించి జూనియర్ లెక్చరర్లుగా, ప్రిన్సిపల్ గా మిగతా చోట్ల పనిచేస్తున్నారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. విజయవాడలోని అమరావతిలో మంగళవారం 13వ రోజు జరిగిన శాసనసభ సమావేశాల సందర్భంగా ప్రశ్నోత్తరాల సమయంలో సాంఘిక సంక్షేమ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలపై పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పలు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సాంఘిక సంక్షేమ పాఠశాలలో పనిచేసే వారికి పదవీ విరమణ వయస్సు 60 ఏళ్ళు మాత్రమే ఉందని వీరికి ఏమైనా 62 ఏళ్ల వరకు ప్రభుత్వం పొడిగించే అవకాశం ఏమైనా ఉందా ?అని ప్రభుత్వాన్ని కోరారు. అంతే కాకుండా ఈ స్కూలులో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు ఏమైనా ఇచ్చే అవకాశం ఉందా అని మంత్రిని అడిగారు. గత ప్రభుత్వంలో జీవో 310, 311 ,312 ద్వారా వేతనాలు ఇస్తుండడం వల్ల ఇవి సక్రమంగా సకాలంలో వారికి జీతాలు అందడం లేదని చెప్పారు. వీటికి 010 పద్దు ద్వారా వేతనాలు ఇస్తే సకాలంలో వేతనాలు ఇస్తే వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. అదే విధంగా ఈ చిత్రంలో పాఠశాలలో సుమారు 779 మంది కాంట్రాక్ట్ పద్ధతిపై టీచర్లు పనిచేస్తున్నారని వీరంతా 2008 తర్వాత ప్రభుత్వ




నోటిఫికేషన్ ద్వారా వీటిని భర్తీ చేశారు. అయితే వీరికి బీఈడీ తోపాటు అన్ని అర్హతలు ఉన్న వారినే ప్రభుత్వ నోటిఫికేషన్ తో నియామక రిజర్వేషన్ ప్రకారం ఈ పోస్టులు భర్తీ జరిగాయని ,యాక్ట్ 30 -2023 ప్రకారం వీరిని క్రమబద్ధీకరించే అవకాశాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం ద్వారా సంబంధిత రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. అదేవిధంగా ఈ పాఠశాలల్లో సుమారు 200 మంది పార్ట్ టైం టీచర్స్ పనిచేస్తున్నారని మీరు అన్ని అర్హతలు కలిగిన వారినే ఈ పోస్టుల్లో నియమించారని వీరికి మినిమం టైం స్కేల్ ఇచ్చే అవకాశం ఏమైనా ఉందా అని ప్రభుత్వాన్ని కోరారు. మిగతా రెగ్యులర్ ఉద్యోగులతో పాటు అన్ని విధులను నిర్వర్తిస్తూ సమాన విధుల భారాన్ని మోస్తున్నారని, వీరికి ప్రభుత్వం ద్వారా మినిమం టైం స్కేల్ అమలు చేసే అవకాశం ఏమైనా ఉందా అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా సంబంధిత మంత్రిని కోరారు.

**పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారు అడిగిన ప్రశ్నకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి..** సమాధానం ఇస్తూ, ఈ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్స్ కు 010 పద్దు ద్వారా వేతనాలు ఇచ్చే అంశాన్ని ఆర్థిక శాఖ ఆమోదానికి పంపితే అక్కడ తిరస్కరణకు గురైందన్నారు. ఈ అంశంపై మరోసారి ప్రభుత్వం పరిశీలన చేస్తామన్నారు .కాంట్రాక్టు టీచర్ పోస్టులను క్రమబద్ధీకరణ విషయంలో ప్రభుత్వ పాలసీ మేరకు నిర్ణయం తీసుకోవాల్సి ఉందని మంత్రి వెల్లడించారు. అయితే మరి కొన్ని పోస్టులను ఈ డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా సంబంధిత పోస్టులను భర్తీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి సమాధానం ఇచ్చారు.

## పారిశుద్ధ్య పనులను, డంపింగ్ యార్డ్ పర్యవేక్షించిన

# కమిషనర్ బి బాలస్వామి

**అనంతపురం** : నగరంలో పలుచోట్ల పారిశుద్ధ్య పనులను కమిషనర్ బి బాలస్వామి పర్యవేక్షించారు. ఇందులో భాగంగా ఈరోజు నగరంలో మెయిన్ రోడ్స్ కూడలి వద్ద చెత్త



కుప్పలకు నిప్పు పెట్టి ఉన్నారు వెంటనే కార్మికులను మందలించి ఇంకొకసారి ఇలా జరగకూడదని పారిశుద్ధ్య కార్మికులకు హెచ్చరించారు. ముఖ్యంగా డస్ట్ బిన్నుల్లో నిప్పు పెట్టవద్దని శానిటేషన్ అధికారులకు మీ కింద స్థాయి కార్మికులకు గట్టిగా చెప్పాలని కమిషనర్ గారు చెప్పడం జరిగింది. తర్వాత ఒకటవ సర్కిల్ జనశక్తి నగర్ నందు సర్వీస్ రోడ్లు, కళ్యాణ్ దుర్గం రోడ్డు బళ్ళారి రోడ్డు బైపాస్ రోడ్డు నందు పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. తర్వాత బళ్ళారి రోడ్డు సర్కిల్లో ఉన్న అన్న క్యాంటీన్ లో టిఫిన్ ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. అక్కడి నుండి డంపింగ్ యార్డ్ వద్ద ఎండాకాలం అయినందున ప్రతిరోజు కూడా పొగలు వస్తున్నాయని నిన్నటి రోజున జరిగిన బడ్జెట్ సమావేశంలో ఏదైతే గౌరవ కౌన్సిల్ సభ్యులు చెప్పారో దానికి సంబంధించి డంపింగ్ యార్డ్ ను కమిషనర్ పరిశీలించడం జరిగింది. అయితే గతంలో ఉన్న బోర్లకు , పైపులైను ఏర్పాటు చేసి వాటికి స్ప్రింక్లర్స్ ఏర్పాటు చేసి నిరంతరము వాటర్ వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా త్వరగా పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహులు అసిస్టెంట్ ఇంజనీరు హరీష్ , శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# క్రీడల ద్వారా మానసిక ప్రశాంతత

**-ఎమ్మెల్యే పరిటాల సునీత**

**రాప్తాడు** : క్రీడల ద్వారా మానసిక ప్రశాంతత, మెరుగైన ఆరోగ్యం సాధ్యమని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో



ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం మంగళవారం ప్రత్యేకంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లతో కలసి తాడు లాగే పోటీల్లో పాల్గొన్నారు. క్రీడల ద్వారా ప్రజాప్రతినిధుల మధ్య ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా మూడు రోజుల పాటు ఈ క్రీడలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు..

## అసెంబ్లీలో ఫోటో సేషన్ నా జీవితంలో...

# ఓ మైలు రాయిగా నిలిచిపోతుంది

**పుట్టపర్తి నియోజవర్గ అభివృద్ధే నా ప్రధాన అజెండా గా అసెంబ్లీలో నా గళం వినిపించా**

**నా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల అనేక సమస్యలను అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాను**

**ఇది నాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది.....మరి ముఖ్యంగా గొప్ప అనుభూతిని ఇస్తుంది**

**మామ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీస్సులతో చిన్న వయసులోనే పెద్ద బాధ్యతలు అప్పగించి నన్ను తొలి మహిళా ఎమ్మెల్యే గా గెలిపించిన**

**పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు శిరస్సు వంచి వందనాలు ,కృతజ్ఞతలు : పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**లిఎమ్మెల్యేలకు నిర్వహించిన టగ్ ఆఫ్ వార్ క్రీడా పోటీల్లో గెలుపొందిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి టీం ఎమ్మెల్యేలు**

**సీఎం, మంత్రులు, తోటి శాసనసభ్యులతో కలసి ఫోటో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**పుట్టపర్తి:** అసెంబ్లీ ఆవరణంలో బడ్జెట్ సమావేశాల ముగింపు సందర్భంగా దిగిన ఫోటో శాసనసభ్యులందరికీ తమ జీవితంలో ఎప్పటికీ మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంగళవారం శాసన సభ్యులతో నిర్వహించిన ఫోటో సేషన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసనమండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలసి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఫోటో సేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ఈ శాసనసభ సభ్యుల్లో తాను కూడా ఉండటం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. చిన్న వయసులోనే పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు నాకు అత్యంత పెద్ద బాధ్యత అప్పగించారు. మామ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీస్సులతో పల్లె కుటుంబంపై మరో సారి అత్యంత నమ్మకం ఉంచి పుట్టపర్తి నియోజవర్గ ప్రజలు నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపినందుకు వారికి పల్లె కుటుంబం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని తెలిపారు . ముఖ్యంగా ఈ బడ్జెట్ సమావేశాలు నాకు ఎంతో మంచి అనుభవాన్ని ఇచ్చాయి. ఎంతో మంచి వాతావరణంలో ఈ సమావేశాలు నిర్వహించిన అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు.అంతే కాకుండా నియోజకవర్గ ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేలా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల అనేక సమస్యలను ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించే అవకాశం నాకు దక్కినందుకు నా






మాలాంటి తొలి ఎమ్మెల్యేలకు ఇది ఒక మంచి పరిష్కార వేదిక అన్నారు. శాసనసభ సమావేశాలు ప్రశాంతంగా జరిగాయి అంటే ముందుగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు తోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నాయకత్వంలో కూటమి మంత్రులు , ఎమ్మెల్యేలు ఎంతో చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేలా వీరందరి కృషితో సాధ్యమైందని అందుకు ప్రతి ఒక్కరికి నా నియోజకవర్గ ప్రజల తరఫున ,నా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అసెంబ్లీ తొలిరోజు వైసిపి శాసనసభ్యులు వ్యవహరించిన తీరు మినహా ఈ సమావేశాలు ఎంతో ప్రశాంతంగా సాగాయి. మరి ముఖ్యంగా నియోజకవర్గ ప్రజలకు శిరస్సు వంచి వందనాలు తెలుపుకుంటున్నాను. మా నియోజకవర్గ సమస్యలు మాట్లాడేందుకు నాకు అవకాశం రావడం ఎంతో సంతోషంగా ఉందని, నాకు ఈ వేదిక ద్వారా నా నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా అసెంబ్లిలో మంచి అవకాశం ఇచ్చిన స్పీకర్ అయ్యన్న పాత్రుడుకు , డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం లో శాసనసభ్యులకు ప్రభుత్వం నిర్వహించిన క్రీడా పోటీల్లో భాగంగా టగ్ ఆఫ్ వార్ క్రీడల్లో పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు వారి ఎమ్మెల్యేల బృందం విజయం సాధించారు.

### మనమంతా స్విమ్స్ అభివృద్ధికి

# పాటుపడదాం..

**బాధ్యతలు చేపట్టిన నూతన కార్యవర్గం..**

**తిరుపతి, మార్చి 18 :(పల్లెసాక్షి ప్రతినిధి):** నూతనంగా ఎన్నికైన స్విమ్స్ ఉద్యోగుల నూతన కార్యవర్గం స్విమ్స్ అభివృద్ధి కోసం మనమంతా కలిసికట్టుగా పాటు పడదామని




స్విమ్స్ డిప్యూటీ రిజిస్ట్రార్ ఎర్రం రెడ్డి తెలిపారు. స్విమ్స్ ఆడిటోరియం లో మంగళవారం స్విమ్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎర్రం రెడ్డి మాట్లాడుతూ గతంలో ఉన్న కార్యవర్గం కన్నా మరింత చురుకైన పాత్ర పోషించి అటు ఉద్యోగుల సంక్షేమంతో పాటు సుదూర ప్రాంతాల నుంచి రోగులకు మెరుగైన వైద్యం అందించేలా తమ వంతుగా కృషి చేయాలన్నారు. అనంతరం సిమ్స్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వి. బాబు సురేష్, పి రామమూర్తిలు మాట్లాడుతూ తమను నూతన కార్యవర్గంలో చోటు కల్పించడం పట్ల స్విమ్స్ ఉద్యోగ సంఘం సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. సిమ్స్ లో పనిచేసే ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా మన అసోసియేషన్ ఎప్పుడు ఎల్లప్పుడూ ముందు ఉంటుందని చెప్పారు. ఏదైనా ఒక సమస్య వస్తే ఆ సమస్య పరిష్కరించే దాకా పట్టు వదలని విక్రమార్కుడి లాగా మీ అందరి సహకారంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా సర్వ చూపుతామన్నారు. సిమ్స్ కు రాయలసీమ జిల్లాల నుండే కాకుండా రాష్ట్ర నలుమూలల నుండి రోగులు వైద్యం కోసం వస్తున్నారని వారందరిని ప్రేమ పూర్వకంగా ఆదరించి మెరుగైన వైద్యం అందేలా చొరవ చూపుతామన్నారు. కోశాధికారి గోవర్ధన్ మాట్లాడుతూ త్వరలో జమా ఖర్చుల నివేదికలను అసోసియేషన్ ముందు ఉంచుతామని చెప్పారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా డిప్యూటీ డైరెక్టర్ సురేష్ ను ఎంపిక చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు శివయ్య, జాయింట్ సెక్రటరీలుగా రూపా నాయక్, సురేష్ కుమార్ రెడ్డి, రమాదేవి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్ ఎస్ ఆర్ మురళీకృష్ణ, కమ్యూనికేషన్ సెక్రటరీగా హరిప్రసాద్ రెడ్డి లతో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### చెత్త నిర్వహణ కేంద్రంలో

# అన్ని ప్లాంట్లు పనిచేయాలి

**పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక వాహనాలు : కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి మార్చి 18 (పల్లెసాక్షి ప్రతినిధి):** నగరంలో సేకరించిన చెత్త నిర్వహణ కోసం తూకివాకం వద్ద ఏర్పాటు చేసిన అన్ని ప్లాంట్లు వందశాతం పనిచేయాలని నగరపాలక



సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో సేకరించిన తడి, పొడి చెత్త, భవన నిర్మాణ వ్యర్థాలు, మురుగునీటి నిర్వహణ కోసం తూకివాకం వద్ద చెత్త నిర్వహణ కేంద్రం ను మంగళవారం కమిషనర్ తనిఖీ చేసారు. ట్రాన్స్ఫర్ స్టేషన్ నుండి, హోటల్స్ నుండి ఎంత చెత్త సేకరిస్తున్నారు, భవన నిర్మాణ వ్యర్థాలను ఎలా నిర్వహణ చేస్తున్నారనే విషయాలను అధికారులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరిస్తే ఇక్కడ నిర్వహణ సులభం అవుతుందని విషయాలను ప్రజలకు వివరించాలని అన్నారు. అలాగే హోటల్స్ వేస్ట్ నుండి గ్యాస్ తయారు చేసే పరిమాణం పెంచాలని అన్నారు. భవన నిర్మాణ వ్యర్థాల ద్వారా పేవర్ బ్లాక్స్ తయారీ పెంచాలని అన్నారు. మురుగునీటి శుద్ధి కేంద్రం బాగా నిర్వహించాలని అన్నారు. ఈ చెత్త నిర్వహణ కేంద్రాన్ని అధికారులు పరిశీలించి వందశాతం పనిచేసేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. నగరంలో పారిశుద్ధ్యం మరింత మెరుగ్గా చెప్పట్టేందుకు 1.98 కోట్లతో రెండు స్వీపింగ్ యంత్రాలు కొనుగోలు చేశామని, ఏజి అండ్ పి సంస్థ వారు మూడు గ్యాస్ ఆధారిత ఆటోలను విరాళంగా ఇచ్చారని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి. ఈ. రమణ, తదితరులు ఉన్నారు.

### హౌసింగ్ ఇంటి స్థలం కోసం...

# దరఖాస్తులు ఆహ్వానం

**కమిషనర్ ఎన్.మౌర్య.**

**తిరుపతి మార్చి 18 ( పల్లెసాక్షి ప్రతినిధి):** తిరుపతి నగరంలో ఇంత వరకు ఎటువంటి హౌసింగ్ స్కీమ్ లో లబ్ధిపొందని అర్హులైన లబ్ధిదారుల నుండి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్



ఎన్.మౌర్య మంగ ళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 31 వ తేదీలోపు దగ్గరలో ఉన్న వార్డ్ సచివాల యంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇంతవరకు ఏటువంటి హౌసింగ్ స్కీమ్స్ లో అంటే, టిట్కో హౌసింగ్, నవరత్నాలు హౌసింగ్, దామినేడు, పాడిపేట, బాలాజీ డైరీ, తనపల్లి, వికృతమాల,తో పాటు ప్రభుత్వ సబ్సిడీ ద్వారా సొంతంగా ఇల్లు నిర్మించికున్న లబ్ధిదారులు కాకుండా, మిగతా వారు అర్హులని తెలిపారు. తిరుపతి నగరంలో అర్హులైన లబ్ధిదారుల నుండి డిమాండ్ సర్వే ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు, లబ్ధిదారులు మీ దగ్గరలో ఉన్న సంబంధిత వార్డు సచివాలయం లో అమెనిటి సెక్రెటరిని కలసి, లబ్ధిదారుల భార్య, భర్త ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, కులం సర్టిఫికెట్, 3 లక్షల లోపు ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్, తదితర పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# వెదురుకుప్పం మండల బిజెపి కమిటీ ప్రకటన

**వెదురుకుప్పం మార్చి 18. (పల్లెసాక్షి ప్రతినిధి):** వెదురుకుప్పం మండలానికి చెందిన భారతీయ జనతా పార్టీ మండల కమిటీని మంగళవారం అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు వెదురుకుప్ప మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బోడి రెడ్డి అశోక్ రెడ్డి, చిత్తూరు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఎస్ జగదీష్ నాయుడు సంయుక్తంగా తెలియజేశారు వెదురుకుప్పం మండలం చవట గుంట బిజెపి కార్యాలయంలో మంగళవారం భారతీయ జనతా పార్టీ మండల కమిటీకి చెందిన పలు అంశాల పైన చర్చించి నూతనంగా ఎన్నుకోబడిన మండల కార్యవర్గానికి సంబంధించి భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గాన్ని అధికారికంగా ప్రకటించారు వెదురుకుప్పం మండల కార్యవర్గంలో ఎన్నుకోబడిన వారికి వారికి నియామక పత్రాలను అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ



బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా గ్రామ గ్రామానికి పర్యటించి పార్టీ పటిష్ట పరచాలని కోరారు ప్రస్తుతం కేంద్రంలో రాష్ట్రంలో బిజెపి అధికార పార్టీగా ఉందన్నారు ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రద్ధ చూపాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సభను ఉద్దేశించి జీడీ నెల్లూరు బిజెపి అసెంబ్లీ ఇన్చార్జి రాజేంద్రన్ మాట్లాడుతూ సభ్యత్వాల్ని మరింత బలోపేతం చేయాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆ పార్టీకి సంబంధించిన చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఎస్ జగదీష్ నాయుడు వెదురు కుప్పం మండల అధ్యక్షులు బి అశోక్ రెడ్డి, పలువురు భారతీయ జనతా పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

### మహేష్ మరణం పై అనుమానాలు ఉన్నాయని కొమరకుంట

# రోడ్డుపై రాస్తారోకో చేసిన గ్రామస్తులు

**వెదురు కుప్పం పల్లెసాక్షి ప్రతినిధి మార్చ్ 18** మండలంలోని కొమరగుంట గ్రామానికి చెందిన మహేష్ అనే యువకుడు హైదరాబాదులో అనుమాన స్థితిలో మరణించడంపై





గ్రామస్తులు కొమరకుంట మెయిన్ రోడ్ లో బయటా ఇంచి రోస్తారోకో చేశారు వివరాల్లోకెళితే మహేష్ అనే యువకుడు సాఫ్ట్వేర్ జాబ్ చేస్తూ దామర కుప్పం గ్రామానికి చెందిన అమ్మాయితో వివాహం జరగడం జరిగింది . వివాహం జరిగి తొమ్మిది మాసాలు అయ్యాయని గ్రామస్తులు తెలిపారు భార్యాభర్తలిద్దరూ హైదరాబాదులో సాఫ్ట్వేర్ జాబ్ చేసుకుంటూ ఉండేవారని ఏమి సమస్య వచ్చిందో కానీ తెలియదు మహేష్ హైదరాబాదులో తన రూములో ఉరేసుకుని చనిపోయినట్టు భార్య తెలిపినట్టు గ్రామస్తులు తెలిపారు కానీ గ్రామస్తులు భార్యపై అనుమానంతో భార్య భర్తను చంపేసిందని అనుమానంతో తెల్లవారి నుండి రోడ్డుపై బైఠాయించి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించారు పోలీసులు ఎంత వారించినా వినకుండా మృతదేహం పది గంటలకి కొమర గుంట గ్రామం రోడ్డుకు చేరుకున్న గ్రామస్తులు ఆందోళన విరమించకుండా ధర్నా చేయడంతో దాదాపు మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించారు అటు పోలీసులు ఇటు రెవెన్యూ సిబ్బంది తహసిల్దారు ఎంత చెప్పినా గ్రామస్తులు ఏమాత్రం లెక్కచేసుకోకుండా ఆందోళన నిర్మించేందుకు నిరాకరం తెలిపారు కానీ కొందరు గ్రామ పెద్దలు సహాయంతో అటు పోలీసులు ఇటు రెవెన్యూ సిబ్బంది మాట్లాడి సమస్యను పరిష్కరించి మృతదేహాన్ని గ్రామానికి తరలించారు దహన క్రియలు కూడా జరిపించారు.

## అర్ధవీడు సబ్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ

**గిద్దలూరు పల్లెసాక్షి న్యూస్ ప్రతినిధి 19 మార్చి 2025 జీ:** పరిమితికి మించి కూలీలను ట్రాక్టర్ లలో ఆటోలలో, టాటా ఏసీ, బొలెరో వాహనాల్లో ఎక్కించుకుని ప్రయాణించడం



వలన ప్రమా దాలు జరుగుతున్నాయి అని ప్రజలకు, వాహనాల డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన ప్రకా శం జిల్లా అర్ధవీడు పోలీసులు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పోలీసులు సాధారణ వాహన తనిఖీల సమయంలో వాహన పరిమితికి మించి ఎక్కువ మంది ప్రయాణికులను తీసుకెళ్తున్న ఓవర్లోడ్ ఆటో, ట్రాక్టర్ ని ఆపి డ్రైవర్ కు మరియు ప్రయాణికులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ విధంగా అధిక ప్రయాణికులతో వాహనంలో ప్రయాణించడం ద్వారా ప్రమాదాలు జరగవచ్చని హెచ్చరించారు. ఓవర్లోడ్ తో వెళ్లే వాహనాలను ఎక్కవద్దని, ఆలా ప్రయాణీకులను ఓవర్లోడ్ చేసే వాహన డ్రైవర్లను గమనించినట్లయితే, ప్రమాదాలను నివారించడానికి డయల్ 100, ప్రకాశం పోలీస్ వాట్సాప్ 91211 02266 నెంబర్ల ద్వారా పోలీసులకు తెలియజేయవచ్చునని సూచించారు.

# విద్యార్థుల ఇంటర్న్షిప్ ప్రోగ్రామ్‌ల కోసం ఒప్పందం

**తిరుపతి, మార్చి 18, (పల్లెసాక్షి ప్రతినిధి):** శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కాలేజ్ (ఆటోనమస్), టిటిడి, తిరుపతి మరియు జగతి నెట్‌వర్క్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ విద్యార్థుల కోసం



ఇంటర్న్షిప్ అవకాశాలను కల్పించేందుకు ఒక అవగాహన ఒప్పందం (MOU) కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందం విద్యార్థులకు స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక ఇంటర్న్షిప్ ప్రోగ్రామ్‌లను అందించేందుకు, వారి నైపుణ్యాలను పెంపొందించేందుకు మరియు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచేందుకు ఉద్దేశించబడింది. ఈ ఒప్పందంపై శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. ఎన్. వేణుగోపాల్ రెడ్డి మరియు జగతి నెట్‌వర్క్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డా. జే. వాసుదేవ నాయుడు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి డా. ఎం. కిరణ్ కుమార్ రాజు (నోడల్ అధికారి & ఎకనామిక్స్ విభాగాధిపతి) మరియు డా. వై. మల్లికార్జున రావు (కామర్స్ విభాగాధిపతి) సాక్షులుగా హాజరయ్యారు. ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం, పరిశ్రమ ధోరణులపై అవగాహన, మరియు అనుభవజ్ఞులైన నిపుణుల ద్వారా మెంటార్షిప్ లభించనుంది. ఇంటర్న్షిప్ ప్రోగ్రామ్‌లు విద్యార్థుల అవసరాలకు మరియు పరిశ్రమ డిమాండ్‌కి అనుగుణంగా రూపొందించబడి, ఇరువురికీ ప్రయోజనకరంగా ఉండేలా అమలు చేయబడతాయి. ఈ ఒప్పందం ద్వారా కాలేజీ పరిశ్రమతో సంబంధాలను మరింత బలపరిచే అవకాశం లభిస్తుందని, విద్యార్థుల ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని, అలాగే ప్రాంతంలో నైపుణ్యం గల నిపుణులను అభివృద్ధి చేయడంలో దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

### వరిలో కాండము తరచూ పురుగు

# నివారించుకోవాలి

**ఏ డి ఏ విజయ శంకర్ రెడ్డి**

**బంగారు పాల్యం మార్చి 18 (పల్లెసాక్షి)** వరిలో కాండము తెరుచు పురుగును నివారించుకుంటే అధిక దిగుబడి సాధించవచ్చునని ఏ డి ఏ విజయశంకర్ రెడ్డి అన్నారు






మండలంలోని పాలేరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది మంగళవారం ఈ సంద ర్భంగా ఏ డి ఏ రైతులతో మాట్లాడితే వరిలో కాండంత పురుగు నివారిం చుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చునని అన్నారు నీటి యాజమాన్యం సరిగా ఉండాలని తెలిపారు వరిలో పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు రైతులకు కావలసిన అన్ని సదుపాయాలను రైతు భరోసా కంగారులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన నే పేర్కొన్నారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు మండలంలో రైతులు పకృతి వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలని అంబికా గాంధీ పిలుపునిచ్చారు ప్రకృతి వ్యవసాయంలో పెట్టుబడి తక్కువగా ఉంటుంది ఆదాయం ఎక్కువగా వచ్చిందని తెలిపారు పకృతి వ్యవసాయానికి కావలసిన కాషాయాలను వాటిని వినియోగించాల్సిన పద్ధతులను ఆమె వివరించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చిట్టిబాబు అధికారులు సాదరయ్య చంద్రిక పలువురు రైతులు పాల్గొన్నారు

# కనుపూరు ముత్యాలమ్మ దేవస్థాన కమిటీ మెంబర్ గా సారంగం రమేష్ బాబు

**సారంగం రమేష్ బాబుకు పలువురు అభినందనలు...మూడు దశాబ్దాలుగా బిజెపికి విశేష సేవలు**

**పార్టీకి సేవలు, పార్టీని నమ్మినవారికి పట్టం కడుతున్న అధిష్టానం**

**పల్లెసాక్షి (తిరుపతి ప్రతినిధి):** కోట పట్టణానికి చెందిన భారతీయజనతాపార్టీ సీనియర్ నాయకులు, కోట మండల మాజీ బీజేపీ అధ్యక్షులు సారంగం రమేష్ బాబు తూర్పు కనుపూరు ముత్యాలమ్మ దేవస్థాన కమిటీ మెంబర్గా నియమించబడ్డారు. ఎండోమెంట్ కమిషనర్ కోట మండలానికి చెందిన సారంగం రమేష్ బాబు, చిల్లకూరు దశరధరామిరెడ్డి, మారాణి సుబ్రహ్మణ్యంలను దేవస్థాన నూతన కమిటీ మెంబర్స్ గా నియమించారు. ఈనెల 25 నుంచి జరగనున్న కనుపూరు ముత్యాలమ్మ జాతర మహోత్సవం నుంచి దేవస్థానానికి వీరు సేవలు అందించనున్నారు. గత మూడు దశాబ్దాలుగా భారతీయ జనతా పార్టీకి విశేష సేవలు అందిస్తూ పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న సారంగం రమేష్ బాబు ఆలయ కమిటీ మెంబర్గా ఎంపిక కావడం పట్ల రమేష్ బాబుకు ఈ సందర్భంగా పరువులు అభినందనలు తెలిపారు. 1996 భారతీయ జనతా పార్టీలో రంగప్రవేశం చేసిన రమేష్ బాబు భారతీయ జనతా పార్టీ కోట మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1999, 2006 సంవత్సరాలలో



రెండు పర్యాయాలు కోట మండల బిజెపి అధ్యక్షులుగా పనిచేశారు. 2003, 2009లో, కోట మండల ఉపాధ్యక్షులుగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా, రాష్ట్ర సభ్యులుగా సమర్థవంతంగా నిజాయితీగా బాధ్యతలు నిర్వహించారు. 2021 నుంచి 24 వరకు కోట మండలం అధ్యక్షత బాధ్యతలు నిర్వహించడమే కాకుండా కోట మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి విశేష కృషి కృషి చేసినందుకు గుర్తింపుగా కనుపూరు ముత్యాలమ్మ దేవస్థానం కమిటీ మెంబర్గా పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సంద ర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్య తలను నిజాయితీగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన ఈ పదవి రావడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలుపుతామ న్నారు. ఈ సందర్భంగా రమేష్ బాబును తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడు చంద్రప్ప, గిరిధర్ రెడ్డి, సీనియర్ బిజెపి నాయ కులు రాజారాం అభినందనలు తెలిపారు. మండలంలోని బిజెపి నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

పల్లె సాక్షి APTEL 2022 / 16169

బుధవారం 19 మార్చి, 2025

## కిడ్నాపర్ల నుండి ముగ్గురు ప్రాణాలను

# కాపాడిన పోలీసులు

**7గురు అరెస్టు.. 3తుపాకులు 7 తూటాలు స్వాధీనం**

**రూ,1,50,000, నగదు.. రెండు వాహనాలతో పాటు ఒక కత్తి స్వాధీనం**

**మడకశిర** : గుడిబండ మండలం, B.T.పల్లి గ్రామానికి చెందిన R. మను ఏ మనోహర్ ను కిడ్నాప్ కు పాల్పడిన 7 మందిని అరెస్టు చేసి వారి నుండి మూడు తుపాకులు 7




తూటాలు రూపాయలు 1.50 లక్షల నగదు రెండు వాహనా లతో పాటు ఒక కత్తిని స్వాధీనం చేసుకోవడంతో పాటు వారి నుండి 7 సెల్ఫోన్లను సైతం స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసినట్లు సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గుడిబండ మండలం బిటిపల్లి గ్రామానికి చెందిన మను అలియాస్ మనోహర్ మధుగిరి తాలూక, పుట్టేనహళ్లి గ్రామం నందు అదృష్ట భైరవి అనే గుడిను కడుతూ అక్కడే నివసిస్తూ ఉండి అప్పుడప్పుడు అతని స్వంత గ్రామం కువచ్చి పోయేవాడని, ఇదే క్రమంలో కర్ణాటక రాష్ట్రం తుంకూరు, మధుగిరి ప్రాంతాలకు చెందిన సిద్ధ గంగప్ప(39), రాజేష్,(33) ప్రకాష్(47) ,దక్షిణామూర్తి(44) రఘు(31) అనిల్ కుమార్(42), సిద్ధప్ప లక్ష్మన్న(49), వీరందరూ కర్ణాటక ప్రాంతం మధుగిరి, తుమకూరు ప్రాంతాలకు చెందినవారుగా తెలిపారు. పై తెలిపిన ముద్దాయిలు చెడు వ్యసనాలకు అలవాటుపడి, సులభముగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గుప్త నిధులు తీయడం ద్వారా డబ్బులు సులభముగా సంపాదించవచ్చు అని మధుగిరి తాలూకా, పుట్టేనహళ్లి గ్రామం నందు అదృష్ట భైరవి అనే గుడిని కడుతున్న %=%.మను ఏ మనోహర్ అను అతనికి ఎక్కువ మహిమలు ఉన్నాయని అతను అయితే గుప్త నిధులు తీయగలడని తెలుసుకొని ఇప్పటికీ 4 నెలల క్రితం పై తెలిపిన ముద్దాయిలు పుట్టేనహళ్లి గ్రామం, మధుగిరి తాలూకా నందు గల అదృష్ట భైరవి గుడి వద్దకు వచ్చి %=%.మను ఏ మనోహర్ అను అతనిని కలిసి మాకు తెలిసిన వారి యొక్క పొలం నందు గుప్త నిధులు ఉండినవి అని వాటిని బయటకు తీసి అమ్మితే ఎక్కువ డబ్బులు వస్తాయని చెప్పగా అందుకు %=%.మను ఏ మనోహర్ అను అతను అందుకు ఒప్పుకోకపోగా ఈ విధంగా చేయడం తప్పు అని చెప్పినాడు. అంతట ముద్దాయిలు వారి పై నమ్మకం కలిగే విధంగా %=%.మను ఏ మనోహర్ తో అదృష్ట భైరవి గుడి వద్ద పూజలు, సేవలు చేసుకొని ఉంటామని అతనిని నమ్మించి ఒప్పించినారు. %=%.మను ఏ మనోహర్ అను అతను చిన్న వయసులోనే అదృష్ట భైరవి అనే పెద్ద గుడిను కడుతూ అక్కడ ఎక్కువ ఆస్తిని, ఫోర్ ట్యూనర్ కారు కలిగి ఉండగా అతని వద్ద డబ్బులు ఎక్కువగా ఉన్నాయి అనే ఉద్దేశ్యంతో అతనిని కిడ్నాప్ చేసి అతని వద్ద నుండి ఎక్కువ డబ్బులు సులభముగా సంపాదించవచ్చు అని పథకం ప్రకారం ప్రణాళికా రచించుకొని %=%.మను ఏ మనోహర్ అను అతను 06.03.2025 వ తేదీ అతని స్వగ్రామ%శీ% మడకశిర మండలం, %దీ.ు%.పల్లి గ్రామానికి వెళ్ళగా పై తెలిపిన ముద్దాయిలు అక్కడికి వెళ్ళి %=%.మను ఏ మనోహర్ ను అతనితో పాటు అతని డ్రైవరు మను ను, మనోహర్ అన్న రాకేశ్ ను ముద్దాయి -2(రాజేష్) యొక్క కారులో వారిని కిడ్నాప్ చేసి అక్కడి నుండి బయలుదేరి మధుగిరి లో ఉన్న మనోహర్ యొక్క ఆఫీసు లోనికి వెళ్ళి %=%.మను ఏ మనోహర్ ను డబ్బులు ఇవ్వమని బెదిరించగ దానికి అతను ఒప్పుకోక పోగా, ముద్దాయి -2 తనతో ఉన్న తుపాకి తో అదృష్ట భైరవి గుడియొక్క ఆఫీసు నందు గల కిటికీ ద్వారా ఒక రౌండ్ కాల్పులు జరిపి వారిని బయభ్రాంతులకు గురి చేసి, ప్రాణభయం కలిగించి బలవంతంగా అక్కడి నుండి కర్ణాటక రాష్ట్రం, కొడుగు జిల్లా కు వారిని తీసుకొని వెళ్ళి అక్కడ పశ్చిమ కనుమాల్లోని కొండలలో ముద్దాయి రాజేష్ (%ూ%-2) యొక్క ఏకాంత గృహం లో నిర్భందించి వారిని కట్టెలతో, ఐరన్ రాడ్ తో కొట్టి గాయపరిచి వారిని తుపాకులతో బెదిరించి డబ్బులు తీసుకురామన్నగా వారికి బయపడి %=%.మను ఏ మనోహర్ అను అతని అసిస్టెంట్ రవి సహాయంతో.మను ఏ మనోహర్ యొక్క బంగారమును అమ్మి 11 లక్షల రూపాయలను ముద్దాయిలకు ఇచ్చినాడు. తరువాత రవి అను అతను %=%.మను ఏ మనోహర్ కు చెందిన కారు తీసుకొని అక్కడికి వెళ్ళగా ముద్దాయిలు రవిని, కారును కూడా వారితో పాటు బంధించినారు. తరువాత 13.3.2025 న మనోహర్ ఇచ్చిన డబ్బులు సరిపోనందున ఇంకా 5 కోట్లు డబ్బులు ఇవ్వాలని వారు ఒత్తిడి చేసి %=%.మను ఏ మనోహర్ ను బెదిరించి తనని విడుదల చేసి, మిగిలిన వారిని ఇరబండించుకొని, మనోహర్ ని తన ఆస్తిని అమ్మి అడిగిన మొత్తం డబ్బులు 4 రోజుల లోపల తీసుకొని రావాలని లేనిచో మనోహర్ యొక్క అన్నని, ఇతరులను చంపేస్తాము అని బెదిరించి మనోహర్ ని పంపగా, మనోహర్ 14.03.2023 వ తేదీ మధ్యానం అతని యొక్క గ్రామానికి వచ్చి జరిగిన విషయం వారి యొక్క తల్లిదండ్రులకు చెప్పి అక్కడి నుండి గుడిబండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినాడు. గుడిబండ %ూా. జతీ. చీశీ. 23/2025 ఖ/o 140(2), 142, 351(2), తీ/ష 3(5) దీచీూ% గా కేసు నమోదు చేసినారు.వెంటనే ఎస్పీఈ కేసు లో దుండగుల ఆయదీనంలో ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న ముగ్గురు వ్యక్తుల ప్రాణ రక్షణ దృష్ట్యా ఎస్పీ స్వయం పర్యవేక్షణలో,పెనుకొండ డి.ఎస్.పి %%.వెంకటేశ్వర్లు సమక్షంలో మడకశిర సర్కిల్ సీఐ రాజ్ కుమార్, గడిబండ ఎస్సై రాజాకుల్లాయ్యప్ప, రొల్ల ఎస్సై వీరంజనేయులు, వీరన్న, ఇతర పోలీస్, టెక్నికల్ సిబ్బంది తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, అనునిత్యం ముద్దాయిల కదళికలను పరిశీలిస్తూ, బందీలకు ప్రాణ హాని జరగకుండా, సమాయస్పూర్తితో వ్యవహరిస్తూ, పకడ్బందీగా ప్రణాళికా వేసి పిర్యాది ద్వారా ముద్దాయిలను బందీలతో మడకశిర పట్టణ సమీపంలో రమ్మనగా సోమవారం రాత్రి ముద్దాయిలు, బందీలతో 2 వహానాలలో, తుపాకులు ఇతర మారణాయుదాలతో ఆయుదాలతో వచ్చి పిర్యాది వద్ద నుండి డబ్బులు కొరకు కోడికొండ %-%శిరా హైవే రోడ్డు ప్రక్కన, వ్యవసాయ మార్కెట్ దగ్గర, మడకశిర పట్టణం వచ్చి ఉండగా 17వ తేదీ సాయంత్రం ఆయుదాలతో ఉన్న ముద్దాయిలను, బందీలకు మరియు చుట్టుప్రక్కల వారికి ఎటువంటి ప్రాణ హాని జరగకుండా చాకచక్యంగా పట్టుకొని చేర లో ఉన్న 3 బాదితులను సురంక్షంగా విడిపించి 7 మంది ముద్దాయి లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి మొత్తం 1,50,000/- రూపాయలు, 3 తుపాకులు, 7 తూటాలు, 2 వాహనాలను, 1 కత్తి మరియు 7 సెల్ ఫోన్ లను స్వాదీనం చేసుకొని గుడిబండ %ూా% కేసులో %ూ×% గారిచే అరెస్ట్ చేయడం అయినది. ముద్దాయిలను కోర్ట్ మడకశిర మున్సు మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచడం జరిగింది.కేసును ఛేదించడం లో దైర్య సాహసాలు ప్రదర్శించిన పెనుకొండ డి.ఎస్.పి వెంకటేశ్వర్లు మడకశిర సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ గుడిబండ ఎస్సై రాజా కుల్లాయప్ప రొల్ల ఎస్సై వీరంజనేయులు, వీరన్న, మరియు ఇతర పోలీస్, స్పెషల్ ఫోర్స్ సిబ్బంది, టెక్నికల్ టీం చంద్ర వారిని సత్యసాయి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీమతి రత్న అభినందించి తగు నగదు బహుమతి, ప్రశంసా పత్రం లు అందజేశారు.

# టిడిపి కార్యకర్తలు మృతి దేహాలుకు ప్రత్యేక నివాళులు...

## టీడీపీ నాయకులు ఎన్.రామకృష్ణ రెడ్డి

**పెద్దకడబూరు,మార్చి 18 (టుడే పల్లెసాక్షి ):** మండల పరిధిలోని పీకలపెట్ట గ్రామానికి చెందిన టిడిపి మాజీ సర్పంచ్ అల్లుడు టిడిపి కార్యకర్త తోవి నరసయ్య (35) బ్రెయిన్ స్ట్రోక్ తో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి కర్నూలు ఆసుపత్రిలో మృతి చెందాడు. టిడిపి పార్టీలో చురుకుగా ఉంటూ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసేవాడని పలువురు టిడిపి నాయకులు తెలిపారు. చిన్న వయసులోనే టిడిపి కార్యకర్త తోవి నరసయ్య మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. కూటమి ప్రభుత్వం మృతుడి టిడిపి కార్యకర్త కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. మృతుడికి భార్య,ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. విషయాన్ని తెలుసుకున్న టిడిపి ఇన్చార్జి అయినటువంటి ఎన్. రాఘవేంద్ర రెడ్డి సోద రుడు ఎన్.రామకృష్ణారెడ్డి నరసయ్య మృతదేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కుటుంబానికి అన్ని విధాలుగా టిడిపి ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా కల్పించారు.





**మస్కకి నాగేంద్ర మృతి దేహానికి నివాళులు అర్పించిన ఎన్.రామకృష్ణ రెడ్డి...** హులికన్వి గ్రామానికి చెందిన మాస్క్ కి నాగేంద్ర ప్రాజెక్టు నందు కాపలాదారుడుగా పని చేస్తూ చేపల పట్టడానికి అని వెళ్లి నీటిలో మునిగి గల్లంతై రెండు రోజుల నుండి అగ్నిమాపక సిబ్బందితో చర్యలు చేపట్టి మస్కకి నాగేంద్ర శవాన్ని వెలికితీయటం జరిగిందని విషయాన్ని తెలుసుకొని మృతి దేహాని పులుమాలలు వేసి నివాళు లుర్పించారు. అనంతరం కుటుంబం సభ్యులు ను ఓదారిచ్చి అన్ని విధాలుగా మి కుటుంబం ను ఆదుకొంటామని భరోసా కల్పించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు తోవి ఈరన్న,హనుమంతు,హులికన్వి సత్యన్న,గ్రామ పెద్దలు గ్రామ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాలువ ఇలా... నీరు పారేదెలా..!

**బెల్లంకొండ మార్చి 18,పల్లె సాక్షి,** మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో గల గరికపాడు మేజర్(ఎన్ఎస్పి)కాలువ మార్గ మధ్యలో ఉన్న డ్రాప్ కు నాచు అడ్డుపడి



కాలువల్లో నీరు ముందుకు పారడం లేదు. ఈ మేజర్ కాలువ కింద వందల ఎకరాలు పంట సాగు అవుతుంది. మండుతున్న ఎండలతో ఎండుతున్న పొలాలను చూసి రైతన్నలు ఆందోళన చెందుతు న్నారు. గత వారంలో మేజర్ కాలువలో పూడిక తీయడంతో నాచు కొట్టుకు వచ్చి ఈ డ్రాప్ వద్ద తిష్ట వేయడంతో కాలువలు నీరు ముందుకు పారటం లేదు. ఇప్పటికైనా అధికారులు డ్రాప్ వద్ద జమ అయిన నాచును తొలగించాలని రైతులు కోరుతున్నారు.

# డ్రగ్స్ వద్దు బ్రో...

**అవగాహన కల్పించిన-ఎస్సై**

**బెల్లంకొండ మార్చి18,పల్లె సాక్షి,** గంజాయి ఇతర మత్తు పదార్థాలు యువత బాలలు సహా వివిధ వర్గాల జీవితాలను చిత్తు చేస్తున్నాయి. దుష్పరిణమానాలకు కారణమావుతున్నాయి.



వాటిని నివారించడానికి "డ్రగ్స్ వద్దు బ్రో..! కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మే రకు మంగళవారం మం డల కేంద్రంలో స్థానిక ఎస్సై,డి.ప్రవీణ్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై,ప్రవీణ్ మాట్లాడుతూ గంజాయి తదితర మత్తు పదార్థాలు వాడటం వల్ల ఆరోగ్యం క్షమించటమే కాకుండా ప్రాణాపాయం తలెత్తి..జీవితాలు నాశనం అవుతాయన్నారు.మత్తు పదార్థాల జోలికి వెళ్ళకుండా మంచి జీవితాన్ని పొందాలన్నారు. ముత్తు పదార్థాలకు అలవాటు పడితే దేహాన్ని మనకు తెలియకుండానే అవి పిచ్చిపిచ్చి పనులు చేయిస్తాయని అంతేకాకుండా తనకు తానై నియంత్రణ కోల్పోయి.విచక్షణ రహితంగా ప్రవర్తించేలా చేయిస్తుందన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికి వెళ్ళరాదన్నారు.డ్రగ్స్ వద్దు బ్రో.. గోడపత్రికలను ఆటోలపై బ స్టాండ్ వద్ద టీ.స్టాల్ వద్ద జనసంచారం ఎక్కువ ఉన్నచోట అంటించారు.స్టేషన్ సిబ్బంది సుబ్బారావు శీను నాగయ్య ఎస్బి కానిస్టేబుల్స్ రామకోటి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సామూహిక వివాహానికి

# దరఖాస్తు చేసుకోండి

**మాజీ మంత్రి రఘువీరారెడ్డి**

**మడకశిర :** శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా 3 రోజులు పాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ రఘువీరారెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం కూడా సామూహిక వివాహాలు జరిపిస్తున్నట్లు వివరించారు. లివివాహం చేసుకునే వారు నేటి నుంచి వచ్చే నెల 4వ తేదీలోపులి దేవస్థానంలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

## తిరుపతిలో జరిగే మాలల సింహగర్జనను

# విజయవంతం చేయాలి

**ఉరవకొండ :** ఈనెల 23న తిరుపతిలో జరిగే రాయలసీమ మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం విడపనకల్లు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలకబాల రామాంజనేయులు ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా బాల రామాంజనేయులు మాట్లాడు తూ మాలల అస్తిత్వం, ఆత్మ గౌరవం కోసం మాలలను ఐక్యం చేయడం కోసం మాలల సింహ గర్జన బహిరంగ సభ నిర్వహిస్తున్నమన్నారు. మాలలకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఖండిస్తూ మాల మహానాడు ఉద్యమించక తప్పదన్నారు .ఈ సభ ఎవరికీ వ్యతిరేకం కాదని, మాల జాతి జాగృతం కోసమే నిర్వహిస్తున్నామని, విద్యార్థులు, యువత, ఉద్యోగులు, ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు సుంకన్న, మునెయ్య, గోవిందు, వీరేష్, సురేంద్ర కుమార్, ఉపేంద్ర, శేఖర్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రథోత్సవం సందర్భంగా 20న

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కదిరి :** కదిరి పట్టణంలో ఈనెల 20వ తేదీ గురువారం శ్రీ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి రథోత్సవ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ఉదయం 6 గంటల నుంచి మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. తిరువీధుల్లో పవర్ సప్లై ఉదయం 6 గంటల నుండి తేరు యధా స్థానానికి చేరేవరకు సుమారు మధ్యాహ్నం 3 గంటల వరకు 4 తిరువీధుల్లో, పూల బజార్, అయ్యప్ప స్వామి టెంపుల్ ఏరియా, ఏటిగడ్డ, వాసవి నగర్, వలిసాబ్ రోడ్డు, బాబా ఎలక్ట్రానిక్స్ వరకు, ఆలంఖాన్ మజీద్, పాత స్టేట్ బ్యాంకు వీధి, ఇక్బాల్ రోడ్డు, జోక్ పాల్యం, నల్లగుట్ట, సున్నపు గుట్ట తండా మరియు మారుతి నగర్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ప్రజలు, విద్యుత్ వినియోగదారులు ముందుగా అంటే బుధవారం రాత్రికి వాటర్ ట్యాంకులు ఫుల్ చేసుకొని ఉండి డిపార్టుమెంటు తో సహకరించాలని వారు కోరారు. అత్యవసర సమయాల్లో విద్యుత్ శాఖ కదిరి ఈఈ ఎన్.జె.మోసెస్ 9440813300, కదిరి టౌన్ డిప్యూటీ ఈఈ 9440813210, కదిరి ఏఈ, డి2 9440813957 నెంబర్లకు సంప్రదించాలని వారు కోరారు.

## సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దారులు

# బాధ్యతగా పనిచేయాలి

**జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి**

**జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**

**పుట్టపర్తి :** సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దారులు బాధ్యతగా పనిచేయాలి అని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా ప్రజా పంపిణీ వ్యవస్థ పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దారులతో, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బియ్యం అక్రమ రవాణా అరికట్టి ప్రతి సివిల్ సప్లైస్ డిప్యూటీ ఎమ్మార్వోలు కేసులు నమోదు చేయవలసిందిగా ఆదేశించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అందిస్తున్న చౌకదాన్య బియ్యం తూకాల్లో మోసం జరగకుండా నిరంతర మీ పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ప్రతి నెల మీ పరిధిలో ఉన్న 20 చౌక ధాన్యపు దుకాణాలను పరిశీలించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ఎం డి యు వాహనాలను మరియు గ్యాస్ ఏజెన్సులను తనిఖీ చేస్తూ ప్రజల వద్ద నుండి అభిప్రాయ సేకరణలు తీసుకుంటూ ఎక్కడినుండి లోపాలు తలెత్తునుచో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు . గ్యాస్ ఏజెన్సీ డీలర్లకు ఎక్కువ మొత్తంలో వసూలు సిలిండర్ కు చేసిన మరియు కస్యూమర్లతో దురుసుగా ప్రవర్తించిన సోకజ్ నోటీసులు జారీ చేయబడినని హెచ్చరించారు.

# శ్రీ మఠంలో బంగారు పల్లకి లో మృత్తికా బృందావనం ఊరేగింపు

**మంత్రాలయం మార్చి 18 టుడే పల్లె సాక్షి (వి.వెంకట్ రాజు)** పవిత్ర తుంగభద్ర నది తీరాన వెలసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో మంగళవారం శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనం అర్చకులు జయతీర్థ స్వామి, సహాయ పీఆర్వో హెూన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్ ఆధ్వర్యంలో మృత్తికా బృందావనాన్ని బంగారు పల్లకి లో ఉంచి అశేష జనవాహిని నడుమ, భాజా భజంత్రీల నడుమ, మంగళ వాయిద్యాల నడుమ, నమో రాఘవేంద్ర నామస్మరణతో శ్రీ మఠం ప్రాంగణంలో ఘనంగా




ఊరేగించారు. ప్రవచన మండపంలో బంగారు పల్లకి సేవ చేయించిన భక్తుల పేరు,గోత్ర నామాల పై సంకల్ప పూజలు నిర్వహించారు. సేవ చేయించిన భక్తులకు విశేష దర్శన భాగ్యం కల్పించారు. వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామీజి వారు శేష వస్త్రం, పుష్ప,ఫల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం దివాన్, సెక్యూరిటీ సూపర్వైజర్ రామక్రిష్ణ, సెక్యూరిటీ నాగేష్, ప్రశాంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

APTEL 2022 / 16169
పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

# గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పదోన్నతి చానల్‌ను ఏర్పాటు చేయాలి

## మండల ఏఈ మల్లయ్యకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వినతి

**పెద్దకడబూరు,మార్చి 18 : (టుడే పల్లెసాక్షి )** గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పదోన్నతి చానల్ ను ఏర్పాటు చేయాలని మంగళవారం పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ఏఈ మల్లయ్యకు సచివాలయ ఇంజనీర్స్ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సచివాలయ ఇంజనీర్స్ అసోసియేషన్ మండల కార్యదర్శి రంగన్న మాట్లాడుతూ ఒక ఇంజనీరింగ్ అసిస్టెంట్ కు ఒక ఇంజనీరింగ్ శాఖను కేటాయించి పదోన్నతులకు మార్గం సుగమం చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 800 మందికి పైగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలో పని చేస్తున్నారని, వీరందరూ గత ఐదున్నర ఏళ్ల నుండి వివిధ ఇంజనీరింగ్ శాఖలకు సంబంధించిన ప్రతిష్టాత్మకమైన



పనులు అన్నింటిలోనూ ముఖ్యపాత్ర పోషించారని గుర్తు చేశారు. గత ఐదు ఏళ్లుగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వివిధ శాఖల్లో సేవలు అందిస్తున్నా వీరికి ఏ శాఖతోను అనుబంధం లేకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఏదో ఒక శాఖకు అనుసంధానం చేసి పదోన్నతి చానల్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు జె. రాజు,ఉరుకుందు, భీమరాయుడు, శ్రావణి,మైత్రి, మాధవి లత,వంశీ, హర్షరాజు తదితరులు పాల్గొన్నారు.

# కంభదహాల్ గ్రామానికి త్రాగునీటి వసతి కల్పించండి

**ఉప్పునీటి వాడకంతో చర్మవ్యాధులు..**

**జడ్పీ సీఈఓ నారస రెడ్డికి వినతిపత్రం**

**పెద్దకడబూరు,మార్చి 18 (టుడే పల్లెసాక్షి ):** కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయంలో రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జెడ్పి సీఈవో



నారస రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి ఖాజా మాట్లాడుతూ గ్రామానికి త్రాగునీరు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన మండల పరిషత్ మరియు ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామ ప్రజలుకు త్రాగునీటి వసతి కల్పించాలని వారు కోరారు. అలాగే గ్రామంలో ఉన్న ఉప్పు నీటి బోరు పాయింట్ల దగ్గర మినీ ట్యాంకులు ఏర్పాటు చేసి వేసవికాలంలో నీటి వృధాను అరికట్టాలని ప్రస్తుతం కోసిగి రోడ్లో ఉన్న రెండు బోర్ పాయింట్ల ఉన్నాయిని వాటిలో ఒక్క బోరు మాత్రమే పనిచేస్తుందని మరొకటి మాత్రం పూర్తిగా చేడిపోయిందని వారు అన్నారు. ఉప్పు నీటి వాడడం వలన చర్మవ్యాధులు వస్తున్నాయని ఎన్నిసార్లు వినిపించినా ఏ అధికారులు పట్టించుకోవడం లేదని తమరైన స్పందించి గ్రామానికి తాగునీటి వసతి కై కొత్త బోర్లు మంజూరు చేయించాలని వారు కోరారు.

# లక్ష్మీ పాళెంలో వైభవంగా వసంతోత్సవ కార్యక్రమం..



**బద్వేలు, మార్చి 18 పల్లె సాక్షి ప్రతినిధి** బద్వేల్ మండలంలోని లక్ష్మీ పాలెం గ్రామంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా 10వ రోజు ఉదయం శ్రీవారి వసంతోత్సవ కార్యక్రమం, ప్రత్యేక పూజలు కనుల పండుగ జరిగాయి. అనంతరం రాత్రి ధ్వజ అవరోహణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీవారిని గ్రామత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామ దేవత మంచాలమ్మ కు విశేష పూజలు..

## అమ్మ వారికి బంగారు హారాలతో విశేష అలంకరణ

**మంత్రాలయం మార్చి 18 టుడే పల్లె సాక్షి (వి.వెంకట్ రాజు):-** తుంగభద్ర నది తీరాన వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం గ్రామ దేవత మంచాలమ్మ కు మంగళవారం




పురస్కరించుకొని అమ్మ వారికి ప్రత్యేక విశిష్టమైన వారం కావడంతో అమ్మ వారి అర్చకులు నరేంద్ర స్వామి మంచాలమ్మకు వేకువ జామున నుండే విశేష పూజలు నిర్వహించారు. అందులో భాగంగా పసుపు, కుంకుమ తో అభిషేకం చేపట్టారు. అనంతరం విశేష క్షీరాభిషేకం నిర్వహించారు. అమ్మ వారికి విశేష పుష్పాలతో, సువర్ణ హారాలతో ఆకర్షణీయంగా చూడముచ్చటగా అలంకరించారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామిజీ శ్రీ మన్ మూలరామ పూజ కార్యక్రమం పూర్తి చేసుకోని నేరుగా అమ్మవారి గర్భాలయం కు చేరుకొని విశేష పుష్పాలను అమ్మవారికి సమర్పించారు. అనంతరం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామిజీ విశేష మహా మంగళ హారతులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం అధికారులు, వరధేంద్ర స్వామి,నరేంద్ర స్వామి,అమ్మవారి ఆలయ అధికారి కౌతాలప్ప స్వామి,పూజ నిర్వాహకులు గౌడ్లు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితేష్ రెడ్డి ల ఆధ్వర్యంలో దహన క్రీయలకు

# రూ, 5000 వేలు ఆర్ధిక సహాయం

**బద్వేలు, మార్చి 18 పల్లె సాక్షి ప్రతినిధి :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ సమన్వయ కర్త రితేష్ కుమార్ రెడ్డి



ఆదేశాల మేరకు. 33 వ వార్డు పరిధి లోని బంకపాలెం, ఎగువ పాలెం,దిగువ పాలెం పరిధిలో ఉండే ఎస్సీ కుటుంబ సభ్యులు ఎవరైనా అకాల మరణం చెందితే దహన సంస్కరణల కోసం 5000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని 33 వ వార్డు కౌన్సిలర్, తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ మిత్తి కాయల సునీత యాదవ్, మిత్తికాయల రమణ యాదవ్ ప్రకటించడం జరిగింది. మంగళవారం ఎర్రబల్లె సుబ్బరాయుడు అనే వ్యక్తి అకాల మరణం చెందడంతో ఆ కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు అందజేయడం జరిగిందని వారు తెలిపారు.

## ఉపాధి కూలీలకు ప్రభుత్వం...

# కూలీ డబ్బులు చెల్లించాలి

## కూలీలకు తగు సౌకర్యాలు కల్పించాలి

**వెల్దుర్తి మార్చ్ 18 పల్లె సాక్షి )** గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు చేసిన కూలీలకు 70 రోజులుగా కూలీ డబ్బులు చెల్లించలేదు గ్రామీణ ప్రాంతాలలో పనులు లేక ఉపాధి పనికెళ్తే చెల్లించలేదు. వారి జీవనం



కొనసాగించడం ఆర్థిక ఇబ్బందుల్లో ఉపాధి కూలీలు ప్రభుత్వం ఇప్పటికైనా ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించాలని. ఈ సంవత్సరం ఎండ తీవ్రంగా ఉన్నది ఉపాధి పనుల దగ్గర కూలీలకు మజ్జిగ మంచినీటి సదుపాయం చలువ పందిళ్లు సౌకర్యం కల్పించాలని లేకపోతే ఉపాధి కూలీలకు వడదెబ్బ తాకే ప్రమాదం ఉందని. ప్రభుత్వం ఇప్పటికైనా సౌకర్యాలు కల్పించాలని ఉపాధి కూలీలు కోరుచున్నారు..

## బ్రాహ్మణ సంక్షేమానికి...

# కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది

## ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు వెంకటరామరాజు

**మంత్రాలయం మార్చి 18 టుడే పల్లె సాక్షి (వి.వెంకట్ రాజు) :** బ్రాహ్మణ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు



వెంకటరామరాజు పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమాన్ని, బ్రాహ్మణ కార్పొరేషన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం హామీలలో చెప్పిన విధంగానే బ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. బ్రాహ్మణులకు ఇచ్చిన హామీల మేరకు బ్రాహ్మణ అర్చకులకు ధూప దీప నైవేద్యాలకు 5000 రూపాయల నుంచి పదివేల రూపాయల పెంచిందని అలాగే, ఆలయ అర్చకులకు వేతనాలు పదివేల రూపాయల నుంచి 15వేల రూపాయలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో బ్రాహ్మణ సంక్షేమానికి 345 కోట్ల రూపాయలను కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వం వారిదే అన్నారు. 2014 ,19 మధ్య టిడిపి ప్రభుత్వం బ్రాహ్మణులకు అమలు చేసిన అత్యంత ప్రతిష్టాత్మకమైన గరుడ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం గరుడ పథకాన్ని మళ్లీ అమలు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .అలాగే పేద బ్రాహ్మణులకు విదేశీ విద్యను దూరం చేసిన వైసీపీ ప్రభుత్వం పై తీవ్రంగా విమర్శించారు. 2014, 19వ సంవత్సరంలో టిడిపి ప్రభుత్వం సుమారు 300 మంది పేద విద్యార్థులకు విదేశీ విద్యను అమలు చేసిందని వైసిపి ప్రభుత్వం దాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో , పేద విద్యార్థులంతా తీవ్ర ఇబ్బందుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు విదేశీ విద్యను విద్యకు నిధులు మంజూరు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమైక్య రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎంకే నాగరాజు స్వామి, రామకృష్ణారావు తదితరులు.

## నీటి ఎద్దడి పై అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేసిన

# ఆర్డబ్ల్యూఎస్ ఈఈ పద్మజ

## ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, పంచాయతీ కార్యదర్శిలకు చివాట్లు

**మంత్రాలయం మార్చి 18 టుడే పల్లె సాక్షి (వి.వెంకట్ రాజు)** మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో గత 20 రోజులుగా నెలకొన్న నీటి ఎద్దడి పై గ్రామస్తుల ఆందోళన



పై ఆర్ డబ్లూఎస్ ఎఇ వెంకటరాముడు, గ్రామ కార్యదర్శి లను ఆర్ డబ్లూఎస్ ఈఈ పద్మజ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గ్రామ ప్రజలు హైవే రోడ్డు పై బైఠాయించి నిరసన వ్యక్తం చేసి వాహనాల రాకపోకలను స్తంబింప చేసిన విషయం తెలుసుకున్న ఆమే కల్లుదేవకుంట గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో అధికారులతో సమావేశం నిర్వహించారు. గత 20 రోజులు గా నీటి సరఫరా నిలిచిపోయిందని గ్రామస్తులు ఆమె దృష్టికి తీసుకువెళ్ళగా ఎందుకు నీటి సరఫరా బంద్ అయిందని ఆర్డబ్ల్యూఎస్ డీఈ మోహినుద్దీన్ ఆరా తీశారు. మా దృష్టికి ఎందుకు తీసుకురాలేదని మండిపడ్డారు. ప్రతి గ్రామానికి ఎన్ని గంటలు తాగునీరు వదులుతున్నారని ఏఈ , కాంట్రాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు. పాత పైపులైన్ కావడం వల్ల లీకేజీలు అవుతున్నాయని అందువల్ల తాగునీటి సమస్య ఏర్పడుతుందని కాంట్రాక్టర్లు భీమయ్య వారికి వివరించారు. ఇలాంటివి మరోసారి పునార్పతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒక నెల గడువు లోపల మీ గ్రామ తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. వేసవి కాలంలో నీటీ ఎద్దడి లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ రవి , సిఐ రామానుజులు , ఎస్ఐ శివాంజుల్ , మంత్రాలయం గ్రామ సర్పంచ్ భీమయ్య , తదితరులు పాల్గొన్నారు.

## బద్వేలు లో సింగల్ యూజ్ పాస్టిక్ నియంత్రణ కు

# ప్రతి ఒక్కరూ సహకరించండి.. కమీషనర్

**బద్వేలు, మార్చి 18 పల్లె సాక్షి ప్రతినిధి :** సింగల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా మోర్ సూపర్ మార్కెట్ ను మునిసిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి తనఖీ చేసినచేయడం



జరిగింది. సింగల్ యూజ్ ప్లాస్టిక్ కు బదులు బయోడిగ్రేడబుల్ కవర్ లు వాడడంతో మోర్ సూపర్ మార్కెట్ యాజమాన్యాన్ని అభినందించడంతో పాటు సిబ్బందినీ సన్మానించడం



జరిగింది. అన్నీ సూపర్ మార్కెట్లు, కిరాణా షాప్ లు,చికెన్ మరియు మటన్ షాప్ లలో కూడా బయోడిగ్రేబుల్ కవర్ వాడాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు. పంక్షన్ హాల్ నందు ప్లాస్టిక్ కోటింగ్ వున్న విస్తరులు,ప్లాస్టిక్ గ్లాస్ లు నిషేదించాలని, ప్రభుత్వం సూచించిన ప్రత్యామ్నాయాలు వాడుకోవాలని విజ్ఞప్తి చేసారు .బద్వేల్ పురపాలక సంఘం నందు ఎవరైనా సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే జరిమానా విధించడంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేసారు. శానిటేషన్ సెక్రెటరీ లు తమ పరిధిలోని షాపులను తనఖీ చేస్తూ ప్లాస్టిక్ వాడకుండా వ్యాపారులకు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ తో పాటు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్ మునిసిపల్ అధికారులు మహేష్ ,సుధాకర్ మరియు ప్రజారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మఠం పూర్వపు పీఠాధిపతులు...

# శ్రీ సుయతీంద్ర తీర్థుల పూర్వారాధన

**మంత్రాలయం మార్చి 18 టుడే పల్లె సాక్షి (వి.వెంకట్ రాజు)** ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో శ్రీ మఠం పూర్వపు పీఠాధిపతులు శ్రీ సుయతీంద్ర తీర్థులు స్వర్ణ మంత్రాలయ నిర్మాత పూర్వారాధనను ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక శ్రీ మఠంలో పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో శ్రీ సుయతీంద్ర తీర్థుల బృందావనానికి నిర్మాల్యం చేసి,తులసి అర్చనతో





పంచామృతాభిషేకం నిర్వహించారు. బృందావనాన్ని వెండి కవచాలతో పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూల మాలలు వేసి అందంగా అలంకరించారు. నైవేద్య సమర్పణతో మంగళ హారతులిచ్చారు. అంతకు ముందు రాఘవేంద్రుని ఆరాధ్య దైవమైన మూల రాములకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ సుయతీంద్ర తీర్థుల బృందావనాన్ని దర్శించుకొని మంగళ హారతులు ఇచ్చారు.

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

### చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన

# ఎమ్మార్పీఎస్

**ఎమ్మిగనూరు మార్చ్ 18 పల్లె సాక్షి** ఎస్సీ వర్గీకరణ అమలు కు ఏర్పాటైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా ఏక సభ్య కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను




సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహల్లి మహదేవ్ మాదిగల ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణం నందు ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాడు నేడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన ఉద్యమానికి అండగా నిలబడడమే కాకుండా ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన ఘనత చంద్రబాబుకు దక్కిందన్నారు. మంత్రిమండలిలో ఆమోదించిన వర్గీకరణ నివేదికను తక్షణమే అసెంబ్లీలో చర్చకు తీసుకువచ్చి, జాతీయఎస్సీ కమిషన్ అభిప్రాయానికి పంపి వెంటనే ఆర్డినెన్స్ తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ లో వర్గీకరణను అమలు చేసి ఎస్సీ 59 ఉప కులాలకు విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పించి సామాజిక న్యాయం చేయాలని కోరారు. చంద్రబాబుకు కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు రుణపడి ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు హాలహర్వి యోబు మాదిగ, బూదూరు ప్రకాశం మాదిగ, ఎమ్మిగనూరు సాల్మన్ మాదిగ, బనవాసి దేవేంద్రప్ప మాదిగ, గుడికల్ ఏసుదాసు మాదిగ, ఎమ్మిగనూరు నతానీయేలు మాదిగ, మూగతి గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు దేవపాల్ మాదిగ, నరసప్ప మాదిగ, చిన్న భీమన్న మాదిగ, ఆరెకంటి జయరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### సబ్సిడీ పనిముట్ల కోసం...

# దరఖాస్తులు చేసుకోండి

**ఉయ్యాలవాడ, మార్చి 18: (టుడే పల్లె సాక్షి)** యాంత్రికరణ పథకం కింద ప్రభుత్వం అందజేయనున్న సబ్సిడీ వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ



సునీత రైతులకు సూచించారు. మంగళవారం ఉయ్యాలవాడలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి అనంతరం రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ పనిముట్లు, రోటవేటర్, గడ్డి కోత యంత్రం ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మార్చి 31వ తేదీలోగా రైతు సేవ కేంద్రాలలో రైతులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు సరళ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలుకే సర్వేలు

**ఉయ్యాలవాడ, మార్చి 18 :(టుడే పల్లె సాక్షి)** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సర్వేలు చేపట్టిందని నంద్యాల డిఎల్ డివో



శివారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నంద్యాల జిల్లాలో పి4, వర్క్ ఫ్రం హోం సర్వేలు వేగవంతంగా జరుగుతున్నాయని, ఉయ్యాలవాడ మండలం వెనుకంజలో ఉందన్నారు. దీనిపై ఆయన అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వహించకుండా సర్వేలు పూర్తి చేయాలన్నారు. ప్రతి కుటుంబంలోని వ్యక్తుల జీవన ప్రమాణాలను తెలుసుకొని, నిరుద్యోగ యువతీ యువకులు వారికి ఆసక్తి కలిగిన రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కుటుంబ సభ్యుల వివరాలను సచివాలయ ఉద్యోగులు యాప్లో పూర్తి సమాచారాన్ని వారిని అడిగి నమోదు చేయవలసి ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వర రావు, మండల కోఆర్డినేటర్ రమణారెడ్డి పాల్గొన్నారు.

# నాటు నాటు సారా నిర్మూలన

### కోసం నవోదయ ప్రచార రథం

**వెల్దుర్తి మార్చి 18 పల్లె సాక్షి)** మండలంలో నాటు సారా నిర్మూలల కోసం నవోదయం ప్రచార రథం గ్రామాలలో ఉన్నారు..నాటు సారాను పూర్తిగా నిర్మూలించాలని నాటు




సారా కాసేవారిని ప్రజలు పాయకుండా చేయాలని అమ్మే వారిని అమ్మకుండా చేయాలని అమ్ముతే నాటు సారా కాస్తే ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కు సమాచారం ఇవ్వాలని L. బండ తాండా, పుల్లగుమ్మీ, రామళ్ళకోట, కలుగొట్ల, బుక్కాపురం, పిక్కినివానిపల్లి గ్రామాలలో ప్రచార రథం ద్వారా నాటుసారా వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ ప్రచారం చేయటం జరిగినది అని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మంజుల తెలిపారు.

### ఉపాధి హామీలో జరిగిన అవినీతిపై...

# సామాజిక తనిఖీ బృందం ఉక్కుపాదం...!

**రూ. 3,17,607 అవినీతి సొమ్ము రికవరీకి ఆదేశం..!**

**రూ.93 వేలు జరిమానా విధించిన పీడీ.వెంకట రమణయ్య ...అవినీతికి పాల్పడితే కక్కిస్తాం...!**

**పెద్దకడబూరు,మార్చి 18 : (టుడే పల్లెసాక్షి )** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేద గ్రామీణ కూలీల నిమిత్తం




అమలవుతుందని,అవినీతి, అక్రమాలు చేయడానికి కాదని డ్వామా పీడీ వెంకట రమణయ్య ఉపాధి సిబ్బందిని హెచ్చరించారు. మంగళవారం పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో నాగరాజు స్వామి ఆధ్వర్యంలో ఏపీడీ లోకేశ్వర్ అధ్యక్షత సామాజిక తనిఖీ బహిరంగ సభ జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను బినామీలు లేకుండా ఖచ్చితమైన కొలతలతో పని చేయిస్తే నిజమైన కూలీకి మంచి వేతనం లభిస్తుందని,ఈ దిశగా ఉపాధి సిబ్బంది పని చేయాలని సూచించారు. ఉపాధిలో జరిగిన అవినీతి సొమ్ము రూ.3,17,607 తక్షణమే రికవరీ చేయాలని లేకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.అలాగే జరిమానా రూపంలో విధించిన రూ.93 వేలు చెల్లించాలని ఆదేశించారు. పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాలలో 1/4/2023 నుండి 31/3/2024 వరకు 717 పనులకు రూ.29.40 కోట్ల పనులు ఉపాధి, పీఆర్,ఆర్ డబ్ల్యుఎస్,ఎస్ఎస్ఏలకు సంబంధించిన పనులు చేపట్టారు. వీటిపై 1/3/2025 నుండి 17/3/2025 వరకు ఎస్ఆర్పీ



విజయ భాస్కర్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ బృందాలు తనిఖీలు నిర్వహించారు.సామాజిక తనిఖీ బృందాలు గుర్తించిన అవినీతి, అక్రమాలను డ్వామా పీడీ వెంకట



రమణయ్య పంచాయతీల వారిగా వెల్లడించారు. చిన్నతుంబళంలో రికవరీ రూ. 19,751,జరిమానా రూ. 2 వేలు,గవిగట్టులో రికవరీ రూ. 3,448,జరిమానా రూ. 2 వేలు,బాపులదొడ్డిలో రికవరీ రూ.79,593, జరిమానా రూ. 18 వేలు,గంగులపాడులో రికవరీ రూ.4,840, హనుమాపురంలో రికవరీ రూ. 17,686,ముచ్చిగిరిలో రికవరీ రూ. 26,113, జరిమానా రూ. 8 వేలు,తారాపురంలో రికవరీ రూ.1,21,696,జరిమానా




రూ.17 వేలు,జాలవాడిలో రికవరీ రూ.4,338, జరిమానా రూ.8 వేలు,హెచ్ మురవణిలో రికవరీ రూ. 29,852, జరిమానా రూ.2 వేలు, చిన్నకడబూరులో జరిమానా రూ.5 వేలుగా తెలింది.కల్లుకుంటలో రికవరీ రూ.8,914,జరిమానా రూ.3 వేలు,పీకలబెట్టలో రికవరీ రూ.1356,జరిమానా వెయ్యి, బసలదొడ్డిలో జరిమానా రూ. 7 వేలు,కంబళదిన్నెలో జరిమానా రూ.2 వేలు, పెద్దకడబూరులో జరిమానా వెయ్యి,నౌలేకల్ లో జరిమానా రూ.6 వేలు,దొడ్డిమేకలలో జరిమానా వెయ్యి, కంబదహాళ్ లో జరిమానా రూ.9 వేలు, మేకడోణలో జరిమానా వెయ్యి చొప్పున విధించారు.ఉపాధి హామీ పథకంలో రూ. 3,17,607 అవినీతి సొమ్మును రికవరీ చేయాలని,రూ.93 వేలు జరిమానా రూపంలో చెల్లించాలని పీడీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ పీడీ మాధవి లత,ఏపీవోలు చంద్రశేఖర్,రామన్న, ఈసీ ఖాదర్ బాషా,టీఏలు, ఎఫ్ఏలు, డీఆర్పీలు, సామాజిక తనిఖీ బృందం, వివిధ గ్రామాల ఎఫ్ఏలు, తదితరులు పాల్గొన్నారు

## వడ్డెర్ల సంక్షేత్రమానికి కృషి చేయాలి..

**ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లా వెంకటేష్**

**నంద్యాల, మార్చి ,18,టుడే పల్లెసాక్షి** బండి ఆత్మకూరు వడ్డెర్ల సం క్షేమానికి కృషి చేయాలని ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లా వెంకటేష్ మంగళవారం నాడు



ఉదయం 10 గంటలకు మండలంలోని మఠంలో వడ్డెర్ల ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా చల్లా వెంకటేష్ విలేకరులతో మాట్లాడుతూ ప్రతి వడ్డెర కులస్తులకు వడ్డెర విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేయాలని అన్నారు పదో తరగతిలో ఏ గ్రేడ్ సాధించిన వారికి ఉచితముగా విద్య బోధన అందించాలని డిమాండ్ చేశారు వడ్డెర్ల నిరుద్యోగులకు 20వేల చొప్పున జీవన ఉపాధి కలిగించేలా అన్ని విధాలుగా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు బాలుడు శ్రీనివాసులు భాస్కరు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మిగనూరులో బీజేపీ పార్టీ కార్యాలయంలో

## ముఖ్య కార్యకర్తలతో అత్యవసర సమావేశం

**ఎమ్మిగనూరు మార్చి 18 పల్లె సాక్షి** ఈనెల 22 -3 -2025 తేదీన శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ శ్రీమతి శ్రీ దగ్గుపాటి పురందేశ్వరి మేడమ్ కర్నూలు




జిల్లా పర్యటనలో భాగంగా ఆలూరు నియోజకవర్గంలో జరిగే కార్యక్రమానికి హాజరవుతారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మిగనూరు నియోజకవర్గం అసెంబ్లీ కో కన్వీనర్ తొగట నర్సింహులు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . మండల అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి, పదాధికారులు, కార్యకర్తలు ఆలూరు లో జరుగు కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడమైనది. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జగ్గాపురం చిన్న ఈరన్న మండలాల అధ్యక్షులు జట్టప్ప, వెంకటేష్ మునిస్వామి గౌడ్ రాజశేఖర్ స్వామి బడేసాబ్ చేనేత శివ విజయమోహన్ గువ్వల నారాయణ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

### విద్యుత్ మీటర్ రీడర్స్ కు

## ఉద్యోగ భద్రత కల్పించాలి

**కనీస వేతనం అమలు చేయాలనీ విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా: ఏఐటీయూసీ**

**ఎమ్మిగనూరు మార్చ్ 18 పల్లె సాక్షి :** విద్యుత్ మీటర్ రీడర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాన్ని అమలు చేయాలని కోరుతూ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్



(ఏఐటీయూసీ) రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఎమ్మిగనూరు పట్టణంలో విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునేప్ప, విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, డివిజన్ నాయకులు వీరేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టార్ట్ మీటర్లు వస్తే మీటర్ రీడర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తామని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇవ్వడం జరిగిందనీ వారు గుర్తు చేశారు. కానీ అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్న మీటర్ రీడర్లకు ప్రత్యన్న ఉపాధి చూపించడంలో కూటమి ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందిందని ఈ సందర్భంగా వారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే విద్యుత్ మీటర్ రీడర్స్ కు ఎన్నికల ముందు ఇచ్చినట్టు వాగ్దానం ప్రకారంగా వారికి ప్రత్యామ్నాయం చూపించి,ఎస్కో అకౌంట్ ద్వారా ప్రతినెల వేతనాలు చెల్లించాలని వాళ్ళు డిమాండ్ చేశారు.సి.ఎం.డీ లు ఏస్కో అకౌంట్ అమలు చేయమని ఆదేశించిన,క్రింది స్థాయి అధికారులు అమలు పరచడం లేదు. సబ్ స్టేషన్ లో ఐటిఐ అర్హత ఉన్న వారిని షిఫ్ట్ ఆపరేటర్ గాను అలాగే వాచ్ అండ్ వార్డ్ గా నియమించాలనీ నూతనంగా ఏర్పడిన సర్కిల్ ఆఫీసులో అర్హతను బట్టి కంప్యూటర్ ఆపరేటర్ గాను, అటెండర్స్ గా, వాచ్మెన్ గాను నియమించాలి. 12 రోజులు రీడింగ్ అనంతరం మీటర్ రీడర్లను డిలిస్టులకు మీటర్లు మార్చడంలో ఉపయోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఏడిఈ నాగేంద్ర ప్రసాద్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ల రీడింగ్ యూనియన్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వీరేష్, వీర శేఖర్, ఉరుకుందు,ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మగురుడు, పట్టణ కార్యదర్శి విజేంద్ర, కుమార్ స్వామి, నరసప్ప, చంద్రశేఖర్, నరసింహులు, జోష్ రాజ్, ఉప్పర ఉరుకుందు, కిరణ్ కుమార్, రంగన్న, మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు

# చిన్నతరహా నీటి వనరులపై శిక్షణ కార్యక్రమం

**మండల తహశీల్దార్ గీత ప్రియదర్శిని**

**పెద్దకడబూరు,మార్చి 18 (టుడే పల్లెసాక్షి ):** మండల కేంద్రమైన పెద్దకడబూరు తాహశీల్దార్ ఆధ్వర్యంలో 7వ చిన్న తరహా నీటి వలరులు మరియు రెండవ జలాశయంల గణనపై మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులకు మరియు గ్రామ రెవెన్యూ సహాయకులకు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు.ఈ సందర్భంగా మండల తహసిల్దార్ గీతా ప్రియదర్శిని, మాట్లాడుతూ ముఖ్యంగా బోర్లు,బావులు, కుంటలు చెరువులు, వంకలు,వాగుల ద్వారా మండలంలో మొత్తము ఎన్ని ఎకరముల భూ విస్తీర్ణం సాగు అవుతున్నదని అను వివరాలను మొబైల్ యాప్ ద్వారా ఏ విధంగా సేకరించాలి అను వివరాలను మండల సహాయ గణాంక అధికారి అయినటు వంటి డి.వెంకటేషులు సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని వారన్నారు. మండలంలో ఉన్నటువంటి రైతులు ఈ ఘనకు పూర్తి సహాయ సహకారాలు అందించి అన్ని వివరాలను వీఆర్వోలకు అందించగలరని వారు



తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్,జెర్మియా, మండల రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్,లలిత కుమారి, జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసులు,వీఆర్వోలు సిబ్బంది,సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com